మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 96 | కర్నూలు | బుధవారం 30 ఏప్రిల్ 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలూకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

## ఏపీ మంత్రి కందుల దుర్గేష్‌కు అరుదైన గౌరవం



అమరావతి, ఏప్రిల్ 29(శ్రీచక్ర) : రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు అరుదైన గౌరవం లభించింది. వియత్నాంలో జరిగే బుద్ధ భగవానుని అవశేషాల ప్రదర్శన కార్యక్రమ బాధ్యతను కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు, మంత్రి కందుల దుర్గేష్‌కు అప్పగిస్తూ పీఎంవో ఆదేశాలు జారీ చేసింది. వియత్నాం ప్రభుత్వ అభ్యర్థన మేరకు భారత ప్రభుత్వం బుద్ధుడి పవిత్ర అస్థికలు, అవశేషాలను బౌద్ధమత అనుచరుల సందర్శనార్థం వియత్నాంలోని హో చి మిన్హ్ నగరంలో ప్రదర్శించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా కేంద్ర మంత్రి కిరణ్ రిజుజు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో దేశంలోని బుద్ధుడి పవిత్ర అవశేషాలను (కపిల్వాస్తు అవశేషాలు) పటిష్ట భద్రత నడుమ భారత వైమానిక దళానికి (ఐఏఎఫ్-ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఎయిర్ క్రాఫ్ట్) చెందిన ప్రత్యేక హెర్క్యులస్ ఎయిర్ క్రాఫ్ట్‌లో కేంద్రం పంపించనుంది. బౌద్ధ మత అనుచరులు ఎంతో పవిత్రంగా భావించే బుద్ధ భగవానుడి అవశేషాలను మే1 న న్యూఢిల్లీ నుంచి వియత్నాంలో ప్రదర్శనకు పంపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మే 6 వరకు వియత్నాంలో ప్రదర్శన జరుగనుంది. ఈ ప్రదర్శనలో బుద్ధ భగవానుడి అవశేషాలను ప్రదర్శించనున్నారు. ఈ ప్రదర్శన పూర్తి అయిన అనంతరం మంత్రి కందుల దుర్గేష్ తిరిగి రాష్ట్రానికి తిరిగి రానున్నారు. ఈ ప్రదర్శనతో వియత్నాం, భారతదేశ బౌద్ధ సమాజాలు, ప్రజల మధ్య దీర్ఘకాలిక, స్నేహపూర్వక సంబంధాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. వియత్నాం వెళ్లేందుకు ఏప్రిల్ 30న మంత్రి కందుల దుర్గేష్ న్యూఢిల్లీ చేరుకోనున్నారు. మంత్రి కందుల దుర్గేష్‌కు లభించిన ప్రత్యేక గౌరవంపై ప్రభుత్వం నుంచి, ప్రజల నుంచి ప్రశంసల వెల్లువెత్తుతున్నాయి. తనకు లభించిన అవకాశంపై మంత్రి దుర్గేష్ సంతోషం వ్యక్తం చేశారు.

## దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంది: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, ఏప్రిల్ 29(శ్రీచక్ర) : దేశ భవిష్యత్తు కోసం యువతను సిద్ధం చేయడంలో విద్యా వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ విద్యా వ్యవస్థను మరింత మెరుగు పరిచేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ శతాబ్దానికి అనుగుణంగా విద్య వ్యవస్థను అధునీకరించే దిశగా తమ ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకొంటుందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం న్యూఢిల్లీలో వైయూజీఎం సదస్సులో ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టామని గుర్తు చేశారు. ప్రపంచ విద్యా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని దీనిని రూపొందించామన్నారు. ఈ విద్య విధానాన్ని ప్రవేశపెట్టిన తర్వాత.. జాతీయ పాఠ్యాంశాల్లోనే కాకుండా.. అభ్యస, బోధనా విధానంలో పలు మార్పులు చూస్తున్నామని పేర్కొన్నారు. వన్ నేషన్ వన్ ఎడ్యుకేషన్ కింద ఏఐ (కృతిమ మేథ) అధారిత మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. దీనిని సైతం విస్తరించేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని చెప్పారు. 21వ శతాబ్దపు డిమాండ్లను తీర్చడానికి దేశ విద్య వ్యవస్థను ఆధునికరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ క్రమంలో భవిష్యత్తులో ప్రతి సాంకేతిక పరిజ్ఞానంలో భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యుత్తమంగా మార్చడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా యువతకు ఆయన పిలుపునిచ్చారు. 2013-14లో పరిశోధనాభివృద్ధికి స్థూల వ్యయంలో కేవలం రూ. 60 వేల కోట్లు మాత్రమే కేటాయించారని.. కానీ నేడు అది 1.25 లక్షల కోట్లకు పెరిగిందన్నారు. టాలెంట్, టెంపర్‌మెంట్, టెక్నాలజీ అనే మూడు అంశాలు భారత్ భవిష్యత్తును మారుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. యువశక్తి ఆవిష్కరణలకు భారతీయ విశ్వవిద్యాలయాల ప్రాంగణాలు (క్యాంపస్) డైనమిక్ (గతి శీలక)కేంద్రాలుగా రూపొందుతాయని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏపీ ఈసెట్ పరీక్ష షెడ్యూల్ విడుదల

అనంతపురం, ఏప్రిల్ 29(శ్రీచక్ర) : జేఎన్టీయూ ఆధ్వర్యంలో నిర్వహించే ఏపీ ఈసెట్ 2025 పరీక్షల షెడ్యూల్ ఈరోజు (మంగళవారం) విడుదలైంది. మే 6వ తేదీన ఏపీ ఈసెట్ పరీక్షను నిర్వహించనున్నారు. మే 6వ తేదీన రెండు విడతలుగా ఏపీ ఈసెట్ పరీక్ష నిర్వహణకు షెడ్యూల్ విడుదలైంది. ఈ సందర్భంగా జేఎన్టీయూ అనంతపురం వైస్ ఛాన్సలర్ సుదర్శన రావు మాట్లాడుతూ.. ఏపీ ఈసెట్ పరీక్షలకు ఎన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని తెలిపారు. మే 6వ తేదీన... ఉదయం 9 గంటల నుంచి 12:00 వరకు... అలాగే మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయన్నారు. ఏపీ ఈసెట్ కోసం మొత్తం 110 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్‌లో కూడా ఒక పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొత్తం 35,187 మంది విద్యార్థులు ఏపీ ఈసెట్ పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా పరీక్షా కేంద్రంలోకి అనుమతించేది లేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రానికి గంటన్నర ముందే విద్యార్థులు చేరుకోవాలని సూచించారు. క్యాలి క్యులేటర్, మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతించబడని వెల్లడించారు. మే 17వ తేదీన జేఎన్టీయూ 14వ స్నాతకోత్సవం జరుగనుందన్నారు. జేఎన్టీయూ స్నాతకోత్సవానికి గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ సుదర్శన్ రావు పేర్కొన్నారు. అలాగే ఏపీలో పలు ప్రవేశ పరీక్షలకు సంబంధించి షెడ్యూల్ కూడా ఇప్పటికే విడుదలైన విషయం తెలిసిందే. మే 2 నుంచి మొదలయ్యే ఎంట్రన్స్ ఎగ్జామ్స్ జూన్ 13తో ముగియనున్నాయి. వివిధ తేదీల్లో పలు ప్రవేశ పరీక్షలు జరుగనున్నాయి. ఏయే తేదీల్లో ఏయే పరీక్షలు జరుగనున్నాయో ఇప్పుడు చూద్దాం.



## పాకిస్థాన్‌కు మరో షాక్ ఇవ్వనున్న భారత్!

న్యూఢిల్లీ:(శ్రీచక్ర) పహల్‌గామ్ దాడి నేపథ్యంలో పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పేందుకు భారత ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. దీనిపై పాకిస్థాన్ అక్కసుతో కొన్ని చర్యలకు పాల్పడింది. అందులో ఒకటి భారత విమానాలకు పాక్ గగనతలాన్ని మూసివేయడం. ఈ నేపథ్యంలో భారత్ పాకిస్థాన్‌కు ధీటుగా కౌంటర్ ఇచ్చేందుకు భారత్ సిద్ధమైంది. పాకిస్థాన్ విమానాలకు భారత గగనతలం మూసి వేయాలని భారత ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ‘‘ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉందని.. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని.. ’’ కేంద్ర ప్రభుత్వ అధికారి ఒకరు చెప్పినట్లు పలు ఆంగ్ల మీడియా కథాలు పేర్కొంటున్నాయి. ఇదే జరిగితే.. పాకిస్థాన్ భారీ నష్టాన్ని ఎదురుకోవాల్సి ఉంటుంది. భారత గగనతలం మూసివేస్తే.. దక్షిణాసియా దేశాలకు వెళ్లే విమానాలను పాకిస్థాన్ దారి మళ్లించాల్సి ఉంటుంది. శ్రీలంక లేదా చైనా మీదుగా ఈ విమానాలు ప్రయాణించాలి. దీంతో ప్రయాణ సమయం పెరగడంతో పాటు.. నిర్వహణలో కూడా అదనపు భారం పడుతోంది. దీంతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పాకిస్థాన్ మరింత నష్టాల్లోకి కూరుకుపోతుంది.



## ప్రజా సమస్యల పరిష్కారానికి అసెంబ్లీ కమిటీ



విశాఖపట్నం(శ్రీచక్ర) : ప్రజా సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు తెలిపారు. విశాఖపట్నంలో అసెంబ్లీ పిటిషన్ కమిటీ మొదటి సమావేశం జరిగింది. ఆ కమిటీ చైర్మన్, డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, పల్లా శ్రీనివాసరావు, జగన్మోహన్, కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు మీడియాతో మాట్లాడారు. ప్రజా ఫిర్యాదులపై ఈ శాసనసభ కమిటీ మొదటి సమావేశం విశాఖలో ఏర్పాటు చేశామని రఘురామరాజు అన్నారు. ఆ కమిటీ విధి విధానాలపై ప్రజలు, ఎమ్మెల్యేలకు కూడా అవగాహన లేదని చెప్పారు. ఈ కమిటీని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు మీడియా ముందుకు వచ్చామని అన్నారు. ఏ ఫిర్యాదు నైనా శాసనసభ్యుల ద్వారా రిఫర్ చేయాలని సూచించారు. ఆయా సమస్యలపైన తమ కమిటీలో చర్చించి, సంబంధిత అధికారులకు లేఖలు పంపిస్తామని తెలిపారు. చర్యలకు రిఫర్ చేస్తామని... కానీ నేరుగా చర్యలు తీసుకునే అధికారం కమిటీకి లేదని స్పష్టం చేశారు. ఇప్పటికీ కొన్ని పిటిషన్లు తమ దృష్టికి వచ్చాయని... అయితే సుమోటోగా కేసులు తీసుకునే అధికారం తమకు లేదని చెప్పారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఈ కమిటీ ఉందన్నారు. ఈ కమిటీని పటిష్టంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని రఘురామరాజు వెల్లడించారు.

## పారిశ్రామిక అభివృద్ధికి రైల్వే అనుసంధానం ఎంతో అవసరం..

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్..

### ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్..

### పారిశ్రామిక కారిడార్లలో రైల్వేలైన్ల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో చర్చించిన మంత్రి టి.జి భరత్



ఆంధ్రప్రదేశ్‌లో ఇండస్ట్రియల్ కారిడార్ల అభివృద్ధి వేగంగా జరిగేందుకు పూర్తిగా సహకరించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై టి.జి భరత్ చర్చించారు. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నోడ్స్ హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద ఓర్వకల్ నోడ్, చెన్నై-బెంగుళూర్ ఇండస్ట్రియల్ కారిడార్ కింద కృష్ణపట్నం నోడ్‌ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ నోడ్‌లకు రైల్ కనెక్టివిటీ కోసం అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో చర్చించి వినతిపత్రం అందజేశారు. ఓర్వకల్ నోడ్ కింద దూపాడు రైల్వే స్టేషన్ నుండి ఓర్వకల్ మీదుగా బేతంచర్ల వరకు కొత్త కార్డ్ రైల్వే లైన్ అభివృద్ధి, ఓర్వకల్ పారిశ్రామిక నోడ్ వరకు రైల్వే సైడింగ్ 53 కిలో మీటర్లు అభివృద్ధి చేయాలని కోరారు. దీంతో పాటు కృష్ణపట్నం రైల్వే స్టేషన్ నుండి ఓబులవారిపల్లె-కృష్ణపట్నం సెక్షన్ నుండి కృష్ణపట్నం పారిశ్రామిక నోడ్ వరకు రైల్వే సైడింగ్ 12 కిలోమీటర్లు అభివృద్ధి చేయాలన్నారు. ఓర్వకల్ మరియు కృష్ణపట్నం నోడ్‌లను ఆధునిక మౌలిక సదుపాయాలతో పాటు ఇంటిగ్రేటెడ్ మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ పార్కులతో స్థిరమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థలుగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇవి అభివృద్ధి చెందితే 4 లక్షలకుపైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయనని చెప్పారు. అంతేకాకుండా విదేశీ పెట్టుబడులతో సహా సుమారు రూ. 55,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ ఎంతో ముఖ్యమని చెప్పారు. ఇది రాష్ట్రం యొక్క ఆర్థిక వృద్ధికి అత్యంత అవసరమన్నారు. ఎన్ఐసిడిఐటి ఫ్రేమ్‌వర్క్ కింద మూడు పారిశ్రామిక కారిడార్లలో మూడు నోడ్లను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతుతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. ప్రస్తుతం చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద కృష్ణపట్నం నోడ్ ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద ఓర్వకల్, వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కింద కొప్పర్తి నోడ్‌లను ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆమోదించినట్లు తెలిపారు. 73వ నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ సమావేశంతో పాటు డిపిఐఐటీ సమావేశాల్లో రాష్ట్రంలోని అవసరమైన పారిశ్రామిక నోడ్‌లకు రైలు కనెక్టివిటీని అందించాలని సూచించిందని కేంద్ర మంత్రికి వివరించారు. ఓర్వకల్, కృష్ణపట్నం నోడ్‌లకు ప్రతిపాదిత రైల్వే సైడింగ్/లైన్ల అభివృద్ధిని చేపట్టడానికి ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను రైల్వే మంత్రిత్వ శాఖ వీలైనంత త్వరగా ఆమోదించేలా చూడాలని ఆయన కోరారు. వల్ల లాజిస్టిక్స్ పార్కులు, కార్గో టెర్మినల్స్, ఓడరేవులకు వస్తువులను తరలించేందుకు వీలుంటుందన్నారు.

## ప్రధాని పర్యటన ఏర్పాట్లు ?

### అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి నారాయణ

### సభా వేదిక, పార్కింగ్ ప్రాంతాలు, వేదిక వద్దకు చేరుకునే మార్గాలు పరిశీలన



అమరావతి(శ్రీచక్ర) ,ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఏర్పాట్లను మంత్రి నారాయణ మంగళవారం పరిశీలించారు. సభా వేదిక, పార్కింగ్ ప్రాంతా లు, ఇతర అంశాలను అయన అధికారులతో కలిసి పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ మే 2 న సాయంత్రం 3.25 కి ప్రధాని అమరావతి వస్తారు. ప్రధాని పర్యటనకు సంబంధించి 90 శాతం పనులు పూర్తయ్యాయి. బుధవారం కల్లా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం. రాజధాని కోసం కేవలం 50 రోజుల్లో ఒక్క సమస్య కూడా లేకుం డా రైతులు భూములు ఇచ్చారు. అంతర్జాతీయ రాజధాని కట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సింగపూర్ సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపొందించాం. 365 కిమీ ట్రంక్ రోడ్లు,లే ఔట్ రోడ్లు 1500 కి,మీ మేర నిర్మించేలా ప్లాన్ ఉంది. గతంలోనే 41 వేల కోట్లకు పనులు ప్రారంభం అయ్యాయి. 2019 కు ముందు 5 వేల కోట్ల బిల్లులు కూడా చెల్లించాం. గత ప్రభుత్వం రాజధానిపై మూడు ముక్కలాట ఆడింది. మళ్ళీ మా ప్రభుత్వం రాగానే అమరావతి పనులు ప్రారంభించాం. గత ప్రభుత్వం కాంట్రాక్టర్ల అగ్రిమెంట్ లు క్లోజ్ చేయలేదు. రివర్స్ టెండరింగ్,జ్యుడిషియల్ ప్రివ్యూ తీసుకొచ్చింది. న్యాయపరమైన సమస్యలు లేకుండా ముందుకెళ్లేందుకు ఇంత సమయం పట్టింది. 43 వేల కోట్ల పనులను ప్రధాని చేతుల మీదుగా ప్రారంభిస్తారు. అమరావతి రాజధాని పునఃప్రారంభం ప్రధాని చేస్తారు. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి చేస్తాం. నిన్న రైతులతో సీఎం రెండుగంటలపాటు మాట్లాడారు. 29 గ్రామాల రైతులను ప్రధాని సభకు రావాలని సీఎం స్వయంగా ఆహ్వానించారు. అమరావతిపై పార్లమెంట్ లో చట్టం చేయాలని రైతులు అడిగారు.

# సంపాదకీయం

## పీఓకే నుంచి పరార్

పహల్గాం ఉగ్రదాడితో భారత్‌- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ ధీటైన సమాధానం ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. దీంతో.. దేనికైనా సిద్ధం, యుద్ధానికి రెడీ అంటూ పైకి మేకపోతు గాంభీర్యాలు ప్రదర్శిస్తున్నా.. పాకిస్థాన్ లోలోపల వణికిపోతుంది. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నామని ఆధారాలతో తెలిస్తే.. అంతర్జాతీయంగా పాక్ ఒంటరి అవుతుందని తెలిసి ముందస్తు చర్యలు ప్రారంభించింది. పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి.జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారత్ ప్రతీకారం తీర్చుకుంటామనే భయంతో.. పాకిస్తాన్ సైన్యం పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పిఓకె) అంతటా అనేక ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ఖాళీ చేయడం ప్రారంభించిందని నిఘా వర్గాలు సోమవారం వెల్లడించాయి.. భారత దాడులను నివారించడానికి ఉగ్రవాదులను ఆర్మీ షెల్టర్లు, భూగర్భ బంకర్లలోకి మారుస్తున్నారని నిఘా వర్గాలు తెలిపాయి..పీఓకే ప్రాంతం అంతటా చాలా లాంచ్ ప్యాడ్‌లు ఉన్నట్లు భారత భద్రతా సంస్థలు గుర్తించిన కొంతసేపటికే.. పాకిస్తాన్ ఈ చర్య తీసుకుంది.. కెల్, సర్ది, దుధ్నియల్, అత్మకం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుటా, కోట్లి, ఖుయిరట్టా, మంధర్, నికైల్, చమన్‌కోట్, జంకోట్ నుండి ఉగ్రవాదులను తరలించినట్లు నిఘా వర్గాలు చెబుతున్నాయి..ఈ లాంచ్ ప్యాడ్‌లు చాలా కాలంగా ఉగ్రవాదులను నియంత్రణ రేఖ (ఎల్‌ఓసి) దాటి జమ్మూ కాశ్మీర్‌లోకి ప్రవేవేశించడానికి..అలాగే.. ఉగ్రవాదులను సమీకరించే కీలక కేంద్రాలుగా పనిచేస్తున్నాయి. భారత నిఘా, ముందస్తు చర్యల నుంచి తన ఉగ్రవాద మౌలిక సదుపాయాలను కాపాడుకోవడానికి పాకిస్తాన్ ప్రయత్నాలు చేస్తున్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఎల్‌ఓసి వెంబడి ఉద్రిక్తతలు తీవ్రంగా పెరిగాయి.. ఈ ఉగ్రదాడిలో 26 మంది మరణించారు.గత వారం, భారత భద్రతా దళాలు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ అంతటా పనిచేస్తున్న కనీసం 42 ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లు, శిక్షణా కేంద్రాలపై నిఘా పెట్టాయి. నిఘా నివేదికల ప్రకారం, 150 నుండి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ప్రస్తుతం వివిధ శిబిరాల్లో ఉండి, చొరబాటు ప్రయత్నాలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భారత్ వద్ద ప్రస్తుతం రెండు విమాన వాహక నౌకలు ఉన్నాయి. ఒకటి విక్రమాదిత్య, మరొకటి విక్రాంత్. ఈ నౌకలను హిందూ మహాసముద్రం, అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో భద్రతా ప్రయోజనాల కోసం వినియోగిస్తారు" అని యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్‌లో డిఫెన్స్ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్ విభాగంలో పీహెచ్‌డీ చేస్తున్న తిరునావుక్కరసు చెప్పారు."ఇది చాలా ఉద్రిక్త పరిస్థితి. పహల్గాం దాడి వెనుక నిజంగా పాకిస్తాన్ హస్తం ఉండి, యుద్ధానికి అవకాశం ఉంటే గుజరాత్, ముంబయిలను ఆ దేశం సులభంగా లక్ష్యంగా చేసుకుంటుంది. అందుకే ఆ ప్రదేశాల్లో ఎలాంటి దాడులనైనా తిప్పికొట్టేందుకు ఈ నౌకను నిర్మించారు" అని తిరునావుక్కరసు అన్నారు.శ్రీనగర్ లేదా దిల్లీ వైమానిక స్థావరాల నుంచి విమానాలను నడపడం, ఇతర ప్రాంతాల నుంచి దాడులు చేయడం కంటే, ఈ వైమానిక స్థావరం పైనుంచి దాడిని మరింత సులభంగా, వేగంగా చేయవచ్చు. పాకిస్తాన్‌కు అలాంటి విమాన వాహక నౌక లేకపోవడం ఇండియాకు అనుకూలమైన విషయం'' అని అన్నారాయన.యుద్ధనౌకకు పూర్తిగా ఇంధనం నింపితే మాటిమాటికి తీరానికి రావాల్సిన పనిలేకుండా సుదీర్ఘకాలం సముద్రంలోనే పనిచేయగలదన్నారు.మధ్య యుద్ధం జరుగుతుందో లేదో ఎవరూ ఊహించలేరు. ఇప్పుడు జరుగుతున్నదంతా భారతదేశపు సంసిద్ధతను తెలియజేయడానికే" అని మాజీ లెఫ్టినెంట్ కల్నల్ త్యాగరాజన్ అన్నారు.భారత సైన్యం తన యుద్ధనౌకలు, విమానాలు, సైనిక దళాలను అంతర్జాతీయ సరిహద్దు, నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ) వద్ద ఉన్న స్థావరాలలో మోహరిస్తోంది. శత్రుదళాలు ఏదైనా దాడికి సిద్ధమైతే భారత్ ముందుగానే ఎదుర్కోగలుగుతుంది.ఐఎన్ఎస్ విక్రాంత్ ప్రస్తుతం కార్వార్ నుంచి ముందుకు వెళ్తోందంటే అది కూడా ఒక కారణమే. శత్రువుల ఇంధన ఉత్పత్తి కేంద్రాలు, భూ, సముద్ర, వైమానిక స్థావరాలు, సమాచార కేంద్రాలు, ఆయుధ డిపోలు, చమురు డిపోలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసేందుకు అవకాశం ఉంటుంది.'1971 యుద్ధం సమయంలో ఐఎన్ఎస్ విక్రాంత్ తూర్పు పాకిస్తాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్)పై సైనిక చర్యలు, నౌకాదళ దాడులు నిర్వహించింది. ప్రస్తుత కార్యకలాపాలు 1971 యుద్ధ వ్యూహాన్నిఅనుసరిస్తూ జరిగి ఉండొచ్చు" అని త్యాగరాజన్ అన్నారు.రెండో ప్రపంచ యుద్ధం ముగిశాక ఈ నౌక నిర్మాణ పనులు ఆగిపోయాయి. అప్పుడు బ్రిటీష్ ప్రభుత్వం ఆ అసంపూర్ణ నౌకను అమ్మేస్తామని ప్రకటించింది. 1957లో భారత్ ఈ నౌకను కొనుగోలు చేసింది. నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత 1961లో దానిని జాతికి అంకితం చేశారు.సముద్ర మార్గం ద్వారా పాక్ సైనికుల దాడులను అడ్డుకుని, శత్రు లక్ష్యాలను ధ్వంసం చేసిందని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పేర్కొంది.భారత నౌకాదళంలో 36 ఏళ్లపాటు సేవలందించిన తరువాత 1997లో విక్రాంత్‌కు విశ్రాంతిని ఇచ్చారు. దీనిని పూర్తిగా ధ్వంసం చేయడానికి ముందు 15 ఏళ్లపాటు మ్యూజియంగానూ ఉపయోగించారు

## సింగిల్ టైమ్ సెటిల్ మెంట్ లే ఔట్లు

కర్నూలు, ఏప్రిల్ 29,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అనుమతులు లేని పాత లేఅవుట్లకు అనుమతులు పునరుద్ధరించాలని నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయం ద్వారా వివిధ పట్టణాభివృద్ధి సంస్థల నుంచి 15 నుంచి 20 ఏళ్ల క్రితం అనుమతులు తీసుకుని, గడువులోగా పనులు పూర్తిచేయని 870 లేఅవుట్లకు అనుమతులు మంజూరు చేయనున్నారు. ఇందులో అమరావతి పరిధిలోనే ఎక్కువ లేఅవుట్లు ఉన్నాయి. సీఆర్డీఏ పరిధిలో 624 లేఅవుట్లు, వీఎంఆర్డీఏ పరిధిలో 182 లేఅవుట్లు ఉన్నాయి.అలాగే కర్నూలు, తిరుపతి, శ్రీకాకుళం, పుట్టపర్తి వంటి చోట్ల మిగతా లేఅవుట్లు ఉన్నాయి. ప్రభుత్వం నిర్ణయంతో ఈ లేఅవుట్లలో ప్లాట్లను కొనుగోలు చేసిన సుమారుగా 85 వేల కుటుంబాలకు లబ్ధి కలగనుంది. ఇంటి నిర్మాణం కోసం గతంలో స్థలాలు కొనుగోలు చేసినప్పటికీ.. లేఅవుట్లకు పర్మిషన్లు లేకపోవటంతో అధికారులు ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం లేదు. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అలాంటి వారికి ప్రయోజనం కలగనుంది.లేఅవుట్ల అభివృద్ధి కోసం అనుమతులు తీసుకున్న తర్వాత.. మూడేళ్లలోగా నిర్దేశించిన పనులు పూర్తి చేయాలి. లేఅవుట్లలో రోడ్డు, కాలువల నిర్మాణంతో పాటుగా లైట్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంటుంది. ఈ సదుపాయాలన్నీ కల్పించిన తర్వాతే.. మార్ట్‌గేజ్ పెట్టిన ప్లాట్లను పట్టణాభివృద్ధి సంస్థలు విడుదల చేస్తాయి. అయితే ఏపీలో 870 లేఅవుట్లకు పర్మిషన్లు తీసుకున్నా కూడా.. గడువులోగా పనులు పూర్తి చేయలేదు. ఈ 870 లేఅవుట్లలో 85 వేల వరకూ ప్లాట్లు ఉన్నాయి. అయితే పనులు పూర్తి చేయకపోవటంతో మూడేళ్ల తర్వాత ఈ లేఅవుట్ల పర్మిషన్లు రద్దు అయ్యాయి. అయితే మరోసారి ఫీజులు కట్టి పర్మి?షన్లు పునరుద్ధరించుకునే అవకాశం ఉన్నప్పటికీ.. భారీగా ఫీజులు, డెవలప్‌మెంట్ ఛార్జీలు సైతం చెల్లించాల్సి ఉండటంతో వ్యాపారులు ముందుకురాలేదు. దీంతో ఈ లేఅవుట్లలోని 85 వేల ప్లాట్లను కొన్న కుటుంబాలు ఇబ్బందులకు గురయ్యా.యి.అనుమతిలేని ప్లాట్లలో ఇళ్లు కట్టుకోవడానికి అధికారులు అనుమతించలేదు. అలాగే బ్యాంకుల్లో రుణం తీసుకోవటానికి ఎల్‌పీ నంబర్ లేకపోవటంతో.. బ్యాంకు అధికారులు ఒప్పుకోలేదు. దీంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద అనుమతులు పునరుద్ధరించుకునే అవకాశం కల్పించింది. అలాగే డెవలప్‌మెంట్ ఛార్జీలను సైతం మినహాయించారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రభుత్వ అధికారులు సూచిస్తున్నారు

## మరీ ఇంత అధ్వాన్నంగానా... వందేళ్ల పండుగ

విశాఖపట్టణం, ఏప్రిల్ 29, దేశంలో అత్యంత పురాతన విశ్వవిద్యాలయం.. ఆంధ్ర విశ్వకళా పరిషత్ వందేళ్ల పండుగ జరుపుకుంటోంది. ఎంతోమంది మహనీయులు ఈ విశ్వవిద్యాలయంలో చదివారు. ఎంతోమంది మహానుభావులు వైస్ ఛాన్స్ లర్లుగా వ్యవహరించారు. జాతీయస్థాయిలో కీలక స్థానాలకు చేరుకున్నారు. రాజ్యాంగబద్ధమైన పదవులు సైతం పొందారు. అటువంటి గొప్పతనం ఆంధ్ర యూనివర్సిటీది. 1926 ఏప్రిల్ 26న ఏర్పాటయింది ఆంధ్ర విశ్వ కళాపరిషత్. వందేళ్ల చరిత్రను పూర్తి చేసుకుంది. శతవసంత వేడుకలు జరుపుకుంటుంది. వచ్చే ఏడాది ఏప్రిల్ 26 వరకు వేడుకలు కొనసాగించాలని నిర్ణయించింది. అయితే ప్రారంభోత్సవ వేడుకలు కళ తప్పాయి.ఆంధ్ర యూనివర్సిటీకి తొలి ఉపాధ్యక్షుడిగా కట్టమంచి రామలింగారెడ్డి పనిచేశారు. రెండో విసిగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వ్యవహరించారు. ఈ ఇద్దరు ఏయూ పురోభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డారు. అటు తరువాత వచ్చిన వీసీలు సైతం తమదైన ముద్ర చాటుకున్నారు. ఏయూలో ఎంతోమంది చదువుకొని ఉన్నత రంగాల్లో స్థిరపడ్డారు. మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, మాజీ స్పీకర్ జీవీఎంసీ బాలయోగి, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రంనాయుడు తో పాటు చాలామంది ఇక్కడ చదివి ఉన్నత స్థానాలకు వెళ్లారు. అటువంటి ఏయూ వందేళ్ల పండుగ జరుపుకుంటుంది అంటే ఎలా ఉండాలి. కానీ కనీసం ఆ సందడి లేకుండా పోయింది. ఎవరు రాకుండానే ఏయూ శతాబ్ది ఉత్సవాలు పేలవంగా ప్రారంభం అయ్యాయి. విశాఖ బీచ్ రోడ్లో వాక్ థాన్ నిర్వహించారు. కానీ ఉత్సాహం అయితే పెద్దగా కనిపించలేదు.ఏయూ శతాబ్ది ప్రారంభ ఉత్సవాలకు సీఎం చంద్రబాబు వచ్చి ఉంటే బాగుండేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. కనీసం విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ హాజరైన పర్వాలేదనిపించేది. కనీసం ఇక్కడ చదువుకున్న ప్రముఖులు వచ్చినా కొంత కళ వచ్చేది. కానీ ఎవరు హాజరు కాకపోవడంతో తూతూ మంత్రంగా ప్రారంభించారు. ఏయూకి జాతీయస్థాయిలో మంచి గుర్తింపు ఉంది. ఇప్పటికీ ఆంధ్ర యూనివర్సిటీ కి విదేశీ విద్యార్థులు వస్తూనే ఉన్నారు. నాక్ గ్రేడింగ్ లో నంబర్ వన్ స్థానంలో కొనసాగుతోంది. కనీసం యూనివర్సిటీ ఖ్యాతిని చాటి చెప్పేందుకే నైనా వేడుకగా ఈ ప్రారంభోత్సవాన్ని జరిపించాల్సి ఉంది. కానీ ఏదో తూతూ మంత్రంగా మామ అనిపించేశారు.వాస్తవానికి ఏపీలో ఇప్పుడు ఉన్న యూనివర్సిటీలో అత్యంత పురాతనమైనది ఆంధ్ర విశ్వకళా పరిషత్. ఇప్పటికీ అదే ఆదరణతో కొనసాగుతోంది. దాదాపు పదివేల మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారు. విదేశీ విద్యార్థులు సైతం ఉన్నారు. పురాతన కోర్సుల నుంచి అత్యాధునిక కోర్సుల వరకు అన్ని రకాలు అందుబాటులో ఉన్నాయి. ఇంతటి ఘనచరిత కలిగిన ఆంధ్ర యూనివర్సిటీ విషయంలో నిర్లక్ష్యం మాత్రం విమర్శలకు తావిస్తోంది. వందేళ్ల వేడుకలు కళ తప్పడం మాత్రం విస్మయం వ్యక్తం అవుతోంది.

## పేహల్గాం మృతులకు నివాళులర్పించిన మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాలు

### చరిత్రలో చీకటి రోజు ఆవేదన వ్యక్తం చేసిన నాయకులు


మణుగూరు, పేహల్గాం ఉగ్ర దాడి పాశావిక, అనాగరికమైన చర్య అని చరిత్రలో చీకటి రోజు అని ఇలాంటి దుశ్చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని మణుగూరు సింగరేణి ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఏరియా ఓసీ-2లో జరిగిన పెహల్గాం మృతుల సంతాప సభ నిర్వహించారు.మృతుల సంతాప సూచకంగా నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. పేహల్గాం అమరులకు జోహార్లు అంటూ సామూహికంగా నినదించారు అనంతరం జరిగిన సంతాప సభలో నాయకులు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లోని పేహల్గాంలో టెర్రరిస్టులు అత్యంత క్రూరంగా దాడి చేసి ఇరవయి ఆరుగురు భారత పౌరులను చంపేయడం అత్యంత కిరాతకమైన చర్య అని ఇలాంటి దుశ్చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సాధారణ పర్యాటకులే లక్ష్యంగా ఆర్మీ యూనిఫాంలో వచ్చి దొరికిన వాళ్లను దొరికినట్లు పిట్టలను కాల్చినట్టు కాల్చి రక్తశక్తం చేసి మరణహోమం చేసిన మత ఉన్మాదుల చర్యలను పిరికిపంద చర్యగా వారు అభివర్ణించారు. భూలోక స్వర్గం కాశ్మీరును నరకప్రాయంగా మార్చిన సంఘటన పట్ల వారు తీవ్రగ్ర్భాంతి ప్రకటించారు. ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారిలో తెలుగు రాష్ట్ర యువకులు కూడా ఉన్నారనీ మృతులకు సంతాపం తెలియజేయడంతో పాటు వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. టెర్రరిస్టుల దాడిని కులమతాలకు అతీతంగా యావత్ భారత్ ముక్తకంఠంతో ఖండిస్తోందన్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని వారు కోరారు ఐ ఎఫ్ టియు నాయకులు యస్ డి నా సర్ పాషా అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు వై రాంగోపాల్, శనిగరపు కుమారస్వామి, ఏరియా ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణంరాజు, మల్లికార్జున్, సిఐటియు నాయకులు మంద నరసింహారావు, వల్లూరి వెంకటరత్నం, సత్ర పల్లి సాంబశివరావు, కోడిసాల రాములు వివిధ కార్మిక సంఘాల నాయకులు లక్ష్మణరావు, ఇందూరి శంకర్, జానీ, వి సుదర్శన్ రావు, రామారావు, అంజయ్య ఎం శ్రీనివాస్, ప్రవీణ్, మాజీ సైనికులు పెరుమాళ్, రాధాకృష్ణ అధికారులు సూపర్వైజర్లు సింగరేణి కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మేడే రోజున కానుకగా కాంట్రాక్ట్ కార్మికుల జీతం పెంపుపై ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి

**కాంట్రాక్టు కార్మికులు కూడా మనుషులే**
**వారికి శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలి.**
**ఈనెల 30న హెడ్ ఆఫీస్ ముందు జరిగే దీక్ష, మహాధర్నాను జయప్రదం చేయండి.**
**సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి డిమాండ్.**

మణుగూరుమణుగూరు,సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 30 న కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ నందు కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని దీక్ష,మరియు మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం కే సి ఎస్ పి వద్ద కాంట్రాక్టు కార్మికులతో మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్ లో జేఏసీ నాయకులు గద్దల శ్రీనివాస్, ఆర్. మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మేడే ఒకటి కార్మికుల దినోత్సవం సందర్భంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్మికుల జీతాలపై పెంపు ప్రకటన చేయాలని డిమాండ్. ఈనెల 30 న కాంట్రాక్టు కార్మికులు ఒకరోజు నిరసన దీక్ష, మహా ధర్నా కార్యక్రమం ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వం పై సింగరేణి యాజమాన్యం పై ఒత్తిడి పెంచుతామని అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను దోచుకుంటుంది అని కోల్ ఇండియా ఒప్పందాలు సైతం అమలు చేయకుండా కాంట్రాక్ట్ కార్మికులను వెట్టిచాకిరికీ గురిచేస్తున్నారని, గతసమ్మె సందర్భంగా సింగరేణి యాజమాన్యం లేబర్ కమిషనర్ సమక్షంలో చేసుకున్న అగ్రిమెంటు సైతం అమలు చేయడం లేదు అని అన్నారు. ఈ స్థితిలో సింగరేణి వ్యాప్తంగా మళ్లీ పోరాటం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది అని, మేడే రోజున వేతనాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈనెల 30న జరిగే నిరసన దీక్ష మహాధర్నాలో సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రా5కార్మికులు పాల్గొన్నారు.

## ఇంకా అదే విశ్వాసమా...




తిరుపతి, ఏప్రిల్ 28, వై నాట్ కుప్పం.. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో వినిపించిన మాట ఇది. కుప్పంలో చంద్రబాబును సైతం 2024లో ఓడిస్తామని గంటాపధంగా చెప్పారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. దానికి కారణం లేకపోలేదు. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. తెలుగుదేశం పార్టీని ఒక వ్యూహాత్మకంగా దెబ్బతీసింది. అప్పటినుంచి కుప్పం తో పాటు వై నాట్ 175 అన్న నినాదాన్ని కూడా బలంగా తీసుకెళ్లింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అయితే స్థానిక సంస్థల గెలుపు కాదు.. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల ఆలోచన సరళి మారుతుందని అంచనా వేయలేకపోయింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. విశ్వాసం, అతి విశ్వాసానికి మించి.. మరింత అతి చేసింది. దానికి మూల్యం చెల్లించుకుంది. ఇప్పుడు అదే కుప్పం టిడిపికి దాసోహం అవుతోంది. కుప్పంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం నీటి బుడగగా తేలిపోయిందిమున్సిపల్ చైర్మన్ ఉప ఎన్నికల్లో టిడిపి గెలిచింది కుప్పంలో గత ఏడాది కుప్పం మున్సిపల్ చైర్మన్ గా ఉన్న సుధీర్ రాజీనామా చేశారు. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. 2021 లో జరిగిన కుప్పం మున్సిపల్ తొలి ఎన్నికల్లో వైసిపి విజయం సాధించింది. 2019లో మేజర్ పంచాయితీగా ఉన్న కుప్పంను మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. మొత్తం 25 వార్డులకు గాను 19 చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో వై నాట్ 175 అన్న నినాదం తెరపైకి వచ్చింది.కుప్పం నియోజకవర్గం నుంచి వరుసగా గెలుస్తూ వస్తున్నారు చంద్రబాబుఎప్పుడు భారీ మెజారిటీ నమోదు అవుతూ వస్తోంది. అటువంటిది 2019 ఎన్నికల్లో జగన్ ప్రభంజనంతో అమాంతం మెజారిటీ పడిపోయింది. పైగా చంద్ర బాబును నిర్వీర్యం చేయడం ద్వారా రాజకీయంగా దెబ్బతీయవచ్చని జగన్మోహన్‌రెడ్డి భావించారు. ఆ బాధ్యతను సీనియర్ నేత పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డికి అప్పగించారు. దీంతో తన పుంగనూరు నియోజకవర్గాన్ని వదిలి ఎక్కువగా కుప్పంపై దృష్టి పెట్టారు పెద్దిరెడ్డి.అన్నిరకాలప్రయోగాలు చేశారు. దీంతో నియోజకవర్గం లోని అన్ని పంచాయితీల్లో వైసిపి పాగా వేసింది. అంతటితో ఆగకుండా నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని ప్రాదేశిక ఎన్నికల్లో కూడా వైసిపి సత్తా చాటింది. తొలిసారిగా మున్సిపాలి టీగా అవతరించిన కుప్పంను కైవసం చేసుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.అయితే 2024 సాధారణ ఎన్నికలకువచ్చేసరికి ప్రజల మూడ్ మారింది. అప్పటివరకు ఉన్న పరిస్థితుల్లో పూర్తిగా మార్పుకనిపించింది అప్పటివరకుతమ చేతుల్లో ఎన్నికలు నిర్వహి స్తూ ప్రలోభాల పర్వం నడిచింది. కానీ సాధారణ ఎన్నికల్లో తిరిగి చంద్రబాబు నాయకత్వాన్ని కుప్పం నియోజకవర్గ ప్రజలు కోరుకున్నారు. అయితే వై నాట్ కుప్పం అని సౌండ్ చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సార్వత్రిక ఎన్నికల్లో దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ చేసేలా తీర్పు ఇచ్చారు కుప్పం ప్రజలు. అటు స్థానిక సంస్థల ప్రతినిధులు సైతం స్వచ్ఛందంగా టిడిపికి సరెండర్ అయ్యారు. దీంతోక్రమేపి స్థానిక సంస్థలు కూడా టిడిపి ఆధీనంలోకి వచ్చాయి.

## రాయలసీమ ఎక్స్‌ప్రెస్లో భారీ దోపిడీ

అనంతపురం నిజామాబాద్ నుంచి తిరుపతి వెళ్తున్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్లో భారీ దోపిడీ జరిగింది. అనంతపురం జిల్లాలోని గుత్తి వద్ద మంగళవారం తెల్లవారుజామున 1.30 గంటల సమయం లోఈ ఘటన చోటుచేసుకుంది. అమరావతి ఎక్స్‌ప్రెస్‌కు లైన్ క్లియర్ చేసేందుకు గుత్తి శివారులో రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌ను నిలిపారు. అప్పటికే అక్కడ మాటువేసిన ఐదుగురు దుండగులు రైలులోకి చొరబడ్డారు.మొత్తంపదిబోగీల్లో దోపిడీకి పాల్పడ్డారు. ప్రయాణికుల బంగారంనగదుతోపాటు విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై బాధితులు తిరుపతి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఏనుగుల కదలికలపై అధికారులు అప్రమత్తం

తిరుపతి తిరుపతి ప్రాంతంలో ఇటీవల ఏనుగుల కదలికలను గమనించిన దృష్ట్యా మరియు ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్, పిసిసిఎఫ్(హెచ్‌ఓఎఫ్ఎఫ్)స్పష్టమైన ఆదేశాల మేరకు, అటవీ శాఖ ప్రత్యేక ఏనుగుల టాస్క్ ఫోర్స్ను ఏర్పాటు చేసింది. ఈ ముందస్తు చర్య ఏనుగుల కదలికలను నిరంతరం పర్యవేక్షించడం, స్థానిక వన్యప్రాణులను రక్షించడానికి నివారణ వ్యూహాలను అమలు చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.డిఎఫ్ఓ, తిరుపతి నేతృత్వంలోని ప్రత్యేక బృందంతో పాటు, డిఎఫ్ఓ, చిత్తూరు, స్క్వాడ్ డిఎఫ్ఓ, పిలేరు, స్క్వాడ్ డిఎఫ్ఓ, తిరుపతి మరియు సంబంధిత ఫారెస్ట్ రేంజ్ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయంతో పనిచేస్తారు. పంట నష్టాన్ని నివారించడానికి, సంభావ్య ఘర్షణలను తగ్గించడానికి మరియు నివాసితులందరి భద్రత మరియు శ్రేయస్సును నిర్ధారించడానికి పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్ మరియు వైద్య శాఖలు సహా ఈ సమన్వయంతో కూడిన విధానాన్ని అనుసరిస్తారు.మానవ-ఏనుగు సంఘర్షణల యొక్క ఏవైనా సంఘటనలను నివారించడం మరియు మన సమాజాల మరియు మన ప్రాంతంలోని విలువైన వన్యప్రాణుల భద్రతను నిర్ధారించడం ఏనుగుల టాస్క్ ఫోర్స్ యొక్క ప్రాధాన్యత. నిరంతర పర్యవేక్షణ మరియు నివారణ చర్యల యొక్క శీఘ్ర అమలు ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఈ టాస్క్ ఫోర్స్ ఒక ముఖ్యమైన ముందడుగు."అటవీ ప్రాంతాల సరిహద్దుల్లో నివసించే గ్రామస్తులతో సహా, ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

# పకడ్బందీగా పారదర్శకంగా భూ భారతి చట్టం అమలు

### రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదు
### మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి,భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని పకడ్బందీగా పారదర్శకంగా అమలు చేస్తామని, రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదని, గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను అలోపేతం చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.సైదాపూర్ మండల కేంద్రంలోని విశాల సహకార పరపతి సంఘం కళ్యాణమండపంలో, చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులకు మంత్రి హాజరయ్యారు.మొదటగా సైదాపూర్ మండల కేంద్రంలో విశాల సహకార పరపతి సంఘం నూతన భవనాన్ని, కళ్యాణమంటపాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం ఇదే మండపంలో ఏర్పాటు చేసిన భూభారతి నూతన రెవిన్యూ చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. భూమి ఒక గౌరవంగా భావించే రైతుకు ధరణి వచ్చిన తర్వాత మనశ్శాంతి లేకుండా పోయిందని అన్నారు. ధరణి తెచ్చిన భూ వివాదాల కారణంగా రైతుల ఆవేదన, ఆక్రోశం తహసిల్దార్ పై దాడి చేసే వరకు వెళ్లిందని అన్నారు. ధరణి వ్యవస్థ వల్ల రైతు తన భూమిని తాను అమ్ముకునే పరిస్థితి లేదని అన్నారు. అధికారులను గత ప్రభుత్వం దొంగలుగా చిత్రీకరించి రాత్రికి రాత్రి వందల ఎకరాల భూములను వారి పేరు పైకి బదిలాయించుకున్నారని తెలిపారు. 30 సంవత్సరాల కింద ఉన్న భూములు విక్రయించి వెళ్లిపోయిన వారి పేర్లు ధరణిలో వచ్చాయని, దీనివల్ల అసలైన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని సంకల్పంతో, భవిష్యత్తులో ఎలాంటి భూ సమస్యలు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం భూ భారతి నూతన రెవిన్యూ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని తెలిపారు. జూన్ 2 నుండి ఈ చట్టం ద్వారా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ చట్టం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి భూమికి భూధార్ సంఖ్య కేటాయిస్తామని తెలిపారు.

భూమికు సంబంధించిన రికార్డులన్నీ ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న రికార్డు చేయడం జరుగుతుందని వెల్లడించారు. చెప్పిన పని చేయలేదని సాకుతో విఆర్ఓ వ్యవస్థను రద్దు చేశారని, భూముల హక్కులను కాపాడేందుకు గ్రామీణ రెవిన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తామని తెలిపారు. భూ భారతి చట్టాన్ని పారదర్శకంగా, పకడ్బందీగా అమలు చేస్తామని అన్నారు. తెలంగాణలో రైతులకు చెందిన ప్రతి భూ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ప్రభుత్వ ఆస్తులు ప్రభుత్వ అవసరాలకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఎవరైనా భూకబ్జాలకు పాల్పడి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, తిరిగి ఆ భూములను ప్రజా అవసరాలకు వినియోగిస్తామని అన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, దఫదఫాలుగా పేదలందరికీ ఈ పథకం వర్తింపజేయాలని అధికారులకు సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గం లో తాగు, తాగునీటి అవసరాలు పూర్తిగా పరిష్కరిస్తామని అన్నారు. సహకార పరపతి సంఘాలు సమర్థవంతంగా పనిచేస్తూ రైతు సమస్యలను పరిష్కరించాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా అధికారాల వికేంద్రీకరణ జరిగిందని, అధికారుల బాధ్యత జవాబుదారితనం పెరిగిందని తెలిపారు. గ్రామ పరిపాలన అధికారాల వ్యవస్థ బలోపేతం కానుందని అన్నారు. సాదా బైనామాతో సాగు చేసుకుంటున్న వారికి భూభారతిలో న్యాయం జరగనుందని తెలిపారు. ధరణిలో నియమనిబంధనలు లేకపోవడంతో అధికారులకు, ప్రజలకు మధ్య వాగ్వాదాలు చోటు చేసుకున్నాయని తెలిపారు. భూభారతి ద్వారా స్పష్టమైన నియమాలను ప్రభుత్వ రూపొందించిందని, భూ వివాదాల పరిష్కారానికి ఈ చట్టంలో అన్ని వివరాలు పొందుపరిచారని తెలిపారు. అనువంశికంగా వచ్చే భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి, విచారించి వివాదాలకు తావు లేకుండా వారసత్వం హక్కు కల్పిస్తారని తెలిపారు.రెండచెల ఆశ్రయించవచ్చని తెలిపారు. కోర్టులకు వెళ్ళవలసిన అవసరం ఉండదని అన్నారు. ఆరు నెలల కింద ప్రభుత్వం తహసిల్దార్, ఆర్డీవోలకు అధికారాలు ఇవ్వడం ద్వారా జిల్లాలోని 9 వేలకు పైగా భూ సమస్యల దరఖాస్తులు పరిష్కరించామని తెలిపారు.

# ఏటీఎం దొంగతనానికి ప్రయత్నం చేసిన 4గురు నిందితులకు 3 సంవత్సరాల జైలు శిక్ష

### ఒక్కొక్కరికి రూ. 14 వేల జరిమానా



కర్నూలు,,ఏప్రిల్ 29 (శ్రీచక్ర): నెలన్నర రోజులలోనే ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా కృషి చేసిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, పోలీసు అధికారులను, సిబ్బందిని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించారు. కర్నూలు జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో కర్నూలు పోలీసులు ముద్దాయిలకు కఠిన శిక్షల కై గట్టి చర్యలు చేపట్టారు. లతిలజీతీజీశ్రీబీ ఇలా ఉన్నాయి. 24.02.2025 వ తేదీన రాత్రి 1.00 గంటల సమయములో చిన్నటేకూర్ గ్రామములో ఎన్ చ్ 44 సర్వీస్ రోడ్డు ప్రక్కన ఉన్న బ్యాంకు ఆఫ్ బరోడా సెంటర్ పై దొంగలు షటర్ ను ఒక టోయింగ్ వాహనముతో బలవంతముగా లాగి, లోపల ఉన్న ఏటీఎం మిషన్ కు తాళ్ళు కట్టి బయటకు లాక్కొని పోవడానికి ప్రయత్నిస్తుండగా గ్రామ యువకులు గమనించి పోలీసు వారికి సమాచారము అందించారు. పోలీసులు , గ్రామ యువకులు సంఘటన స్థలానికి రావడంతో నిందితులు ఏటీఎం మిషన్ రోడ్డు ప్రక్కన వదలి టోయింగ్ వాహనముతో అక్కడ నుండి పారిపోయారు. బ్యాంకు ఆఫ్ బరోడా మేనేజర్ ఫిర్యాదు పైన ఉల్లిందకొండ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెం. 23/2025 జ/బ 309 (5), 324(5) తీ/లి 62 ఃఔ ాౕవఇ 49 ఃఔ దోపిడి సెక్షన్ల క్రింద కేసు నమోదు చేయడం జరిగింది. టోయింగ్ వాహనమును దొంగలు దొంగిలించినప్పుడు ఏటీఎంల దగ్గర సీసీటీవీ పుటేజీలను నేరస్తుల యొక్క కదలికలను గుర్తించి అరెస్ట్ చేశారు. ఏ1 నుండి ఏ4 వరకు ఉన్న నిందితులందరినీ 06.03.2025న అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపారు. నిందితులైన 1) సున్నీ షాహీద్ ఖాన్ , సనఫ్ సుజావుద్దీన్ రాయపురి, గ్రామం, నుహ్ తాలుకా, మేవాత్ జిల్లా, హర్యానా రాష్ట్రం. 2) సున్నీ ఇమ్రాన్ ఖాన్ , సంఫ్ లేట్ సంషుద్దీన్, మమ్ముల్కా గ్రామం, హాతీ ఖూ, పాల్వాల్ జిల్లా, హరియాణా రాష్ట్రం. 3 ) మహమ్మద్ జంసాద్ ఖాన్, ా/నీ రషీద్ రాయపురి గ్రామం, మేవాట్ జిల్లా, హరియాణా రాష్ట్రం.4) మహమ్మద్ షావ్కర్ ఖాన్ ా/నీ జంసద్ ఖాన్ రాయపురి గ్రామం, మేవాట్ జిల్లా, హరియాణా రాష్ట్రం. వీరందరిపై కర్నూలు గౌరవనీయులైన శ్రీమతి సరోజనమ్మ, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు వారు త్వరితగతిన విచారణ జరిపి 3 సంవత్సరాల జైలు శిక్ష , ఒక్కొక్కరికి రూ. 14 వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించారు.నెలన్నర రోజులలోనే ముద్దాయిలకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన స్పెషల్ ఏ.పి.పి అనిల్ కుమార్ గారు, దర్యాప్తు అధికారులు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ , కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబు నాయుడు , ఉలిందకొండ ఎస్సై ధనుంజయ , కోర్టు కానిస్టేబుల్ మహేష్, శేఖర్ లను కర్నూలు ఎస్పీ అభినందించారు.

# భారీ శబ్దాలు వచ్చే సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో తొలగింపు

**120 బైక్ సైలెన్సర్స్ ధ్వంసం**
**స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సైలెన్సర్ల ను సీజ్ చేసిన కర్నూలు ట్రాఫిక్ పోలీసులు**
**ట్రాఫిక్ పోలీసులకు టోపీలు, కూలింగ్ గ్లాసెస్, మూవబుల్ బారికేడ్స్ ను అందజేసిన ... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**





కర్నూలు, ఏప్రిల్ 29 (శ్రీచక్ర): మంగళవారం కర్నూలు పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయం కొండారెడ్డి బురుజు దగ్గర అధిక శబ్దం కలిగించే 120 సైలెన్సర్స్ కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేయించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ట్రాఫిక్ పోలీసులకు టోపిలు, కూలింగ్ గ్లాసెస్ అందజేశారు. కర్నూలు మెడికవర్ హాస్పిటల్ అసిస్టెంట్ జనరల్ మెనేజర్ ఖాధర్ భాషాకు, కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ సుశాంత్ కు జిల్లా ఎస్పీ జ్ఞాపికలు అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడారు. కర్నూలు పట్టణంలో సామాజిక బాధ్యత కలిగిన పబ్లిక్ , ప్రవేట్ సంస్థల వారు ట్రాఫిక్ పోలీసులకు సహాకారం అందిస్తున్నారన్నారు. వేసవి కాలం రావడంతో ట్రాఫిక్ పోలీసులకు మెడికవర్ హాస్పిటల్ వారు కూలింగ్ గ్లాసెస్, టోపిలు ఇవ్వడం జరిగిందన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు వినియోగించే మూవబుల్ బారి కేడ్స్ ను కెనరా బ్యాంకు వారు కర్నూలు ట్రాఫిక్ పోలీసులకు అందజేశారన్నారు. కర్నూలు నగరంలో కొంతమంది యువకులు వారి యొక్క ద్విచక్ర వాహనాలకు అధిక శబ్ధం వచ్చే సైలెన్సర్స్ అమర్చుకుని, అధిక శబ్దం వచ్చే విధంగా డ్రైవ్ చేయడం తో వారి పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 120 బైక్ సైలెన్సర్స్ సీజ్ చేయడం జరిగిందన్నారు. 80 డెసిబల్స్ కంటే అధిక శబ్దము చేస్తున్న బైక్ లను సైంటిఫిక్ పద్దతిలో నాయిస్ పొల్యుషన్ సామాగ్రిని ఉపయోగించి పట్టుకున్నామన్నారు. ఇటువంటివి పునరావృతం అయితే ఆ వాహనదారులకు జరిమానాలు కూడా విధిస్తామన్నారు. జరిమానాలు ముఖ్యం కాదని, అధిక శబ్దం చేసే బైక్ సైలెన్సర్స్ అమర్చుకోకూడదని అలాంటివి చేయకూడదని యువకులు పోలీసులకు సహాకరించాలన్నారు. వృద్దులకు , రోగులకు, చిన్న పిల్లలకు ఆకస్మికంగా అధిక శబ్దాలు కలుగుజేస్తే వారి ఆరోగ్యం పై చాలా పరిణామాలుంటాయన్నారు. డిజేల అధిక శబ్దంతో కూడా కొంత మంది అకస్మాత్తుగా గుండెపోటుతో చని పోయిన సంఘటనలు చూస్తున్నామన్నారు. అధిక శబ్దం చేసే సైలెన్సర్స్ వాహనదారులకు విక్రయించే షాపుల యజమానులు , వాటిని బిగించే మెకానిక్ ల పై కూడా దాడులు నిర్వహించి , చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్, కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ , కర్నూలు ఒన్ టౌన్ సిఐ రామయ్యానాయుడు , కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజారావు , ఆర్ ఐ నారాయణ, ట్రాఫిక్ ఆర్ ఎస్సై హుస్సేన్, ట్రాఫిక్ పోలీసులు ఉన్నారు.

# శంకర భగవత్పాదుల జయంతి వేడుకలు ప్రారంభం







కర్నూలు, ఏప్రిల్ 29 (శ్రీచక్ర): వైశాఖ శుద్ధ పంచమి జగద్గురువు శ్రీ ఆదిశంకరాచార్యుల జయంతి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆళ్ళగడ్డ పట్టణం, మల్లిఖార్జున శాస్త్రి వీధిలోని శ్రీ ఆదిశంకరాచార్య మందిరం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ మూడు రోజులపాటు ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు, మే 2వ తేది శుక్రవారం శ్రీ ఆదిశంకరాచార్య జయంతి సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో పాటు ప్రముఖ సంస్కృత పండితులు డాక్టర్ దివి హయగ్రీవాచార్యులచే శంకర వైభవంపై ధార్మిక ప్రవచనం తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమాలు ప్రారంభం సందర్భంగా మొదటిరోజు భక్తితత్త్వంపై విశ్రాంత జిల్లా న్యాయమూర్తి కాశీభట్ల శివప్రసాద్ ప్రవచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచార మండలి సభ్యులు టి.వి.వీరాంజనేయరావు, జాతీయ సాహిత్య పరిషత్ జిల్లా సమన్వయకర్త సి.రామకృష్ణ, శ్రీ ఆదిశంకరాచార్య మందిర నిర్వాహకులు కాశీభట్ల వెంకట విజయలక్ష్మి, అడ్వకేట్ సాయి స్వరూప్, సత్య ప్రసాదు, శ్రీకాంత్ రెడ్డి, శ్రీ ఆదిశంకర సేవా సత్సంగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, ఏప్రిల్ 29 (శ్రీచక్ర): కర్నూలు నగరంలో పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలపై మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు నగరం లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పారిశుధ్యానికి సంబంధించి గతంలో చెత్త సేకరణ విధానం అమలు చేస్తున్న ఏజెన్సీ ముందుకు రాలేదని మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ కి వివరించగా, నగరంలో చెత్త సేకరణకు ప్రత్యామ్నాయ విధానాన్ని అమలు చేసేలా ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు. దీంతో పాటు గతంలో చెత్త సేకరణ చేసే 91 మంది ఆటో డ్రైవర్లకు లోన్ ద్వారా ఆటో లు ఇప్పించే విధంగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తో మాట్లాడాలని కలెక్టర్ సూచించారు. తద్వారా వారికి ఉపాధి అవకాశం కల్పించడం తో పాటు నగరంలో పారిశుధ్యం కూడా మెరుగవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఏప్రిల్ 15 వ తేదీ నాటికి అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లలో నీరు సమృద్ధిగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, కాబట్టి నగరంలో నీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని కలెక్టర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. అదే విధంగా మరమ్మతులు అవసరమైన హ్యాండ్ బోర్ వెల్స్ కు వెంటనే మరమ్మతులు చేయించాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. నగరంలో త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం సక్రమంగా అమలు చేస్తేనే మంచి పేరు వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. జనరల్ ఫండ్స్, నేషనల్ క్లీన్ ఎయిర్ కార్యక్రమం, స్మార్ట్ సిటీ కార్పొరేషన్, ఐఐటి డిఎమ్, అమృత్ పథకాల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ రోడ్ పనులను త్వరితగతిన పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. దోమల నియంత్రణ చర్యల్లో భాగంగా డ్రోన్ ల ద్వారా హంద్రీ నదిలో తదితర ప్రదేశాల్లో మలేరియా ఆయిల్ స్ప్రే చేయించడం వంటి చర్యలను ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఎన్ని కిలోమీటర్లు చేశారు? ఎంత ఖర్చు పెట్టారు అనే వివరాలు కూడా డాక్యుమెంటేషన్ రూపంలో సిద్ధం చేయాలన్నారు.మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి వివిధ విభాగాల అధికారులపై వ్యతిరేక వార్తలు వస్తున్నాయని, జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు..సిబ్బందితో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి అధికారులు సక్రమంగా పని చేసేలా చూడాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు చేపడుతున్న కార్యక్రమాలను గురించి వివరించారు. సమావేశంలో కర్నూలు నగరపాలక సంస్థ ఎస్ఈ రాజశేఖర్, ఎంహెచ్ఓ విశ్వేశ్వర రెడ్డి, సిటీ ప్లానర్, ఏఈ లు , మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేడే కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలి -సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి. వాసుదేవరావు



భీమవరం ఏప్రిల్ 29 (శ్రీచక్ర ) మే 1న జరిగే మేడే సభలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి వాసుదేవరావు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు భీమవరం తాలూకా రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ విస్తృత సమావేశం భీమవరంలో జరిగింది ఈ సందర్భంగా మేడే పోస్టర్ విడుదల చేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి వాసుదేవరావు మాట్లాడారు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులు నేడు మోడీ ప్రభుత్వం రద్దు చేస్తున్నాయని విమర్శించారు 8 గంటల పని జిల్లాలో ఎక్కడ అమలు జరగట్లేదని అధికారులు అమలు చేసే చర్యలు తీసుకోవడం లేదన్నారు ఇటీవల పరిశ్రమల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని కోరారు కార్మికుల ఐక్యంగా పోరాటం ద్వారా కార్మిక హక్కులు కాపాడాలని రానున్న రోజుల్లో జరిగే పోరాటాలు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు కే సత్యనారాయణ కే సోమేశ్వరరావు కొండయ్య కే సోమన్న ఆదినారాయణ సత్యనారాయణ శివ తదితరులు పాల్గొన్నారు బి వాసుదేవరావు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భీమవరం

## లేఅవుట్ లలో నిబంధన ప్రకారం వదిలిన స్థలాల్లో అభివృద్ధి పనులు వేగవంతం.- కలెక్టర్ చదలవాడ నాగరాణి





కాళ్ళ/ భీమవరం ఏపీ 29( శ్రీ చక్ర )ప్రజలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యం అంతమైన వాతావరణాన్ని కల్పించే దిశగా అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టేందుకు కృషి చేయడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం కాళ్ల మండలం పెద్దమిరం యూత్ క్లబ్ రోడ్ సాయిబాబా గుడి శివారు ప్రాంతంలో ఉన్న లే అవుట్ లకు నిబంధనల ప్రకారం వదిలిన 10 శాతం ఖాళీ స్థలాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పరిశీలించారు. గ్రామ సర్వేయర్ కిషోర్ ఏఏ ప్రాంతాల్లో ఎంతెంత విస్తీర్ణం ఖాళీ స్థలాలు ఉన్నాయో జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భీమవరం పట్టణ వాసుల ఆహ్లాదానికి, ఆరోగ్యానికి దోహదపడే పలు ప్రాజెక్టులను దాతల సహకారంతో చేపట్టడం జరిగిందని పనులు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయన్నారు. ఈ పనులు పూర్తి అయితే పార్కులు, వాకింగ్ ట్రాక్స్, జిమ్ ఏరియా, గ్రీనరీ అభివృద్ధి, ఫౌంటెన్ లు, పాత బస్టాండ్ పునర్నిర్మాణం, బస్ స్టాప్ లు, తదితరాలు అందుబాటులో వస్తాయని, తద్వారా పట్టణ ప్రజలకు ఆరోగ్యం, ఆహ్లాదం, సౌకర్యవంతమైన జీవన శైలి సమకూరుతుందన్నారు. అలాగే మిగిలిన మండలాల్లో కూడా ప్రభుత్వ స్థలాలను గుర్తించి ప్రజలకు ఉపయోగపడే పార్కులు, వాకింగ్ ట్రాక్స్, ఆట స్థలాలు, తదితర అభివృద్ధి పనులు లక్ష్యంగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంలో కాళ్ల తహసిల్దార్ జి.సుందర్ సింగ్, ఎంపీడీవో డాక్టర్ బి.స్వాతి, ఇఓపిఆర్డి ఎం.వి భాస్కరరావు, గ్రామ సర్వేయర్ కిషోర్, పంచాయతీ సెక్రటరీ నాగేంద్ర, సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ నాగేంద్ర కుమార్, తదితరులు ఉన్నారు.

## పాలపర్తికి డాక్టరేట్ ప్రదానంతో హర్షం ఘన సత్కారం



రామచంద్రపురం, ఏప్రిల్ 29(శ్రీచక్ర)రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బోటనీ విభాగం నందు బోటనీ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న శారా పాలపర్తి కి ఆంధ్ర విశ్వవిద్యాలయం బోటనీ విభాగం నుంచి డాక్టరేట్ ను ప్రకటించడం పట్ల కళాశాల సిబ్బంది అధ్యాపక బృందం హర్షణ వ్యక్తం చేశారు. ఈ మేరకు విషయాన్ని మంగళవారం ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.రామకృష్ణ,వైస్‌ప్రిన్సిపల్ వై .పద్మజ ,హిందీ, తెలుగు విభాగాధ్యక్షులు,స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ ఎన్వి రమణ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థులు పాలపర్తిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా "గ్రీన్ సింథసిస్ క్యారక్ట్రైజేషన్ ఆఫ్ నానో పార్టికల్స్ ఇన్ తెస్పిసియ పాపుల్నియా" అనే అంశంపై ఆంధ్రవిశ్వవిద్యాలయం బోటనీ ప్రొఫెసర్ బి. సుజాత పర్యవేక్షణలో పరిశోధన చేసినట్లు పేర్కొన్నారు.

## చింతూరులో నీటి కటకట...

### నాలుగు రోజులుగా నీటి సరఫరా నిల్ చోద్యం చూస్తున్న అధికారులు, సిబ్బంది నీటికోసం అల్లాడుతున్న ప్రజానీకం ఐటీడీఏ పీవో గారు కాస్త కరుణించండి





చింతూరు,ఏప్రిల్ 29(శ్రీచక్ర): అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా చింతూరులోని పలు వీధి కుళాయిలు నుంచి నీటి సరఫరా ఆగిపోవడంతో చింతూరు ప్రజలు నీటి కటకటతో అల్లాడుతున్నారు. అధికారులు,సిబ్బంది సమన్వయం లోపం వలన ప్రజలు నీటి కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని పలువురు విమర్శిస్తున్నారు. మండల కేంద్రం చింతూరులోని శబరిఒడ్డు,బీసీ కాలనీ తదితర వీధులలో నీటి కుళాయిలు గత నాలుగు రోజుల నుంచి మూగబోయాయి.నాలుగు రోజులుగా నీటి కష్టాలు వీడకపోవడంతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.ఒకపక్క భానుడు భగభగ మరోపక్క నీటి కటకటతో ప్రజలు అట్టుడుగుతున్నారు. నాలుగు రోజుల నుండి చింతూరు ప్రజానీకం నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు.పట్టించుకోవాల్సిన అధికారులు సిబ్బంది చోద్యం చూస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంచాయతీ,ఆర్ డబ్ల్యు ఎస్ అధికారుల మధ్య సమన్వయం లోపం వలన ప్రజలు తీవ్ర మంచినీటి ఎద్దడిని ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు విమర్శిస్తున్నారు.గత కొన్ని రోజులుగా వీధి కుళాయిల నుంచి నీటి సరఫరా రాకపోవడంతో ప్రజలు వాటర్ ట్యాంకులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడింది.వాటర్ ట్యాంకులకు డబ్బులు చెల్లించి నీటి కష్టాల నుండి గట్టెక్కల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు.గత నాలుగు రోజుల నుంచి నీటి సరఫరా ఆగిపోయిన అటు పంచాయతీ,ఇటు ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు సిబ్బంది ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడం పై ప్రజలు మండిపడుతున్నారు.మోటర్లు, పైపు లైన్లు మరమ్మత్తులకు గురైన అధికారులు తక్షణమే చర్యలు చేపట్టకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.మీనమేషాలు లెక్కించడంతో ప్రజలు నీటి సమస్యతో కొట్టుమిట్టాడాల్సిన పరిస్థితి దాపురిస్తుందని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఐటీడీఏ పీవో అపూర్వ భరత్ స్పందించి చింతూరు ప్రజలను మంచినీటి కష్టాల నుంచి గట్టెంకించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## భీమవరం పట్టణంలోని స్మశానవాటికను స్వర్గధామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

### భీమవరం మున్సిపల్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి







భీమవరం ఏప్రిల్ 29 (శ్రీ చక్ర )మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గునుపూడి, బలుసుమూడి స్మశాన వాటికల అభివృద్ధి, మహిళల కోసం ప్రత్యేకంగా పింక్ టాయిలెట్ల నిర్మాణాలపై మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భీమవరం పట్టణంలోని గునుపూడి స్మశాన వాటిక అభివృద్ధి పనులను అత్యంత నాణ్యతతో, ఆహ్లాదకరమైన వాతావరణంలో రూపుదిద్దాలన్నారు. గునుపూడి స్మశాన వాటిక సుమారు 1.9 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, దీని అభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.56 లక్షల మంజూరు చేసి, వివిధ పనులకు టెండర్లు పిలిచి పూర్తి చేయడం జరిగిందని, త్వరలోనే పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. స్మశాన వాటిక అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఖాళీ స్థలంలో లాన్ అభివృద్ధి పరచడం, పాత్ వే కు ఇరువైపులా అందమైన మొక్కలను పెంచడం, లాన్ ను నీటితో తడపడానికి స్ప్రింక్లర్లను, పాత్ వే మొక్కలకు డ్రిప్ సిస్టంను అమర్చాలన్నారు. ఈ సందర్భంలో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ క్రిమినేషన్ కు 6 ప్లాట్ ఫామ్స్ ను గ్యాస్ లేదా విద్యుత్ తో నిర్మాణం, పెద్ద శివుని బొమ్మ, వెయిటింగ్ హాల్, షవర్స్, అస్తికలు భద్రపరిచే గది తదితర పనులు చేపట్టేందుకు అదనంగా సుమారు రూ.90 లక్షల వ్యయంతో చేపట్టేందుకు ప్రతిపాదనను సిద్ధం చేయడం జరిగిందని, వీటికి సిఎస్ఆర్ ఫండ్స్ నుండి నిధులను కేటాయించవలసిందిగా కోరడం జరిగింది. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్మశాన వాటిక పనులను అత్యంత నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, ఎక్కడ రాజీ పడటానికి లేదని తెలిపారు. స్మశాన వాటికలోనికి వెళితే ఆహ్లాదకరమైన పార్కును సందర్శించిన అనుభూతి కలగాలని, ఆ విధంగా పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. అలాగే బలుసు మూడి స్మశాన వాటిక మోక్షధామంలోనికి వెళ్లడానికి ఇరుకైన మార్గం ఉండడం ఇబ్బందిగా ఉందని, ఈ విషయమై మోక్షదామం వెళ్లే దారిలోని ఇరువైపులా స్థలాన్ని సర్వే చేయించాలన్నారు. ఇంకా స్థలం అవసరమైతే టీటీడీ నుండి పొందేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. భీమవరం పట్టణంలో పింక్ టాయిలెట్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి...కొత్త బస్టాండ్ ఔట్ గేట్ పక్కన పింక్ టాయిలెట్ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి పట్టణంలో మహిళల ప్రత్యేక అవసరాల కోసం పింకు టాయిలెట్ల నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందన్నారు. వీటిని అత్యంత నాణ్యతతో, అందంగా నిర్మించి తీర్చిదిద్దాలని తెలిపారు. తణుకు బస్టాండ్ లో కూడా ఇప్పటికే పింక్ టాయిలెట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా టూరిజం అధికారి ఏ.అప్పారావు, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ టి.త్రినాథ రావు, డిఇలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## కాపు జాతి ఖ్యాతిని పెంపొందించుకోవాలిఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

### అవకాశాలు ఎవ్వరూ ఇవ్వరు మనమే అందిపుచ్చుకోవాలి పట్టణ కాపు సంఘం అధ్యక్షునిగా బ్రహ్మోజీరావు ఏకగ్రీవం పదవులకు వన్నె తేవాలి









రామచంద్రపురం, ఏప్రిల్ 29(శ్రీచక్ర)పదవులు పొందిన సంఘ సభ్యులు సంఘంతో పాటు సామాజిక వర్గానికి మంచి పేరు తీసుకురావాలని అలా జరిగిన నాడు మన జాతి ఖ్యాతిని మరింత పెంపొందించుకున్న వారౌతామని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పట్టణ కాపు సామాజిక వర్గానికి సూచించారు. ఈ మేరకు మగళవారం శ్రీఅరిగెలవీరరాఘవులుకృష్ణవేణి దంపతుల కాపు కళ్యాణ మండపం నందు, పట్టణ కాపు సంఘం గౌరవ అధ్యక్షులు తోటత్రిమూర్తులు అధ్యక్షతన కాపు సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయపరంగా మనకు అవకాశాలు ఎవరూ ఇవ్వరని మనమే అంది పుచ్చుకోవాలని ఆవిధంగా మనం తయారవ్వాలని కాపు సామాజిక వర్గానికి తోట సూచించారు . ఒక వ్యక్తి ఒంటరిగా ఏపని చేయలేదని అదే సంఘటితంగా (ఐక్యత )ఉంటే ఎలాంటి సమస్య అయినా పరిష్కరించుకోవచ్చున్నారు . ఒక వ్యక్తిగా ఉన్నప్పుడు ఏ సమస్య ఉండదని సంఘ సభ్యులుగా గౌరవప్రదమైన పదవుల్లో ఉ న్నప్పుడు మాత్రం సంఘంతో పాటు సామాజిక వర్గానికి చెడ్డ పేరు వచ్చే ప్రమాదం ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు మసులుకోవాలని తోట ఈ సందర్భంగా హితవు పలికారు. కార్యక్రమంలో తొలుత కాపు సంఘం చేపట్టవలసిన విధివిధానాలపై నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ కాపు సంఘ అభివృద్ధి కోసం పలు సూచనలు చేశారు.పట్టణ కాపు సంఘ అధ్యక్షుడుగా బ్రహ్మోజీరావు.రామచంద్రపురం పట్టణ కాపు సంఘం అధ్యక్షునిగా తొగరు బ్రహ్మోజీరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,గౌరవ అధ్యక్షులుగా కాపు కళ్యాణ మండపం స్థలదాత అరిగెల నాగేశ్వరరావు, పెమ్మన బోయిన సత్యనారాయణలు ఉపాధ్యక్షులుగా మట్ట దుర్గారావు, అక్కిరెడ్డి శ్రీను ,ఆకుల పెద్ద , సెక్రటరీగా పిట్టా నాని , ట్రెజరర్ అంకం శ్రీనివాస్, సలహాదారులుగా పోలిశెట్టి శ్రీనివాస్ ,నారపరెడ్డి బలరాం ,పెంటపాటి శ్రీను ,పసుపులేటి సత్తిబాబు, వడ్డీ ఉదయభాను , పోతంశెట్టి కృష్ణ ,ఇతర కార్యవర్గ సభ్యులను ఈసంధర్బంగా ఎన్నుకున్నారు . దీంతో నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ,జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ అభినందించి అభినంది పూలమాలతో సత్కరించారు. అలాగే సమావేశానికి హాజరైన పలువురు కార్యవర్గాన్ని పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## మానవ తప్పిదాలే రోడ్డు ప్రమాదాలకు కారణం

### గొల్లపాలెం ఎసిఐ మోహన్ కుమార్

కాజులూరు, ఏప్రిల్ 29(శ్రీచక్ర)మానవతప్పిదాల వలనే రోడ్డు ప్రమా వల్లదాలు ఎక్కువగా జరుగుతున్నాయని గొల్లపాలెం పోలీస్టేషన్ ఎస్సై ఎం. మోహన్ కుమార్ అన్నారు.కాకినాడ –కోటిపల్లి రహదారిపై గొల్లపాలెంలోని కాజులూరు జంక్షన్ వద్ద ఆయన స్టేషన్ సిబ్బందితో నాకాబంది నిర్వహించి వాహనాలకు నెంబరు ప్లేట్లు సక్రమంగా లేనివారికి, రికార్డులు సరిగా లేనివారిపైనా, మధ్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపైనా కేసులు నమోదుచేసారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులతో మాట్లాడుతూ వాహనాలు నడిపై సమయంలో నిబందనలు సక్రమంగా పాటించికపోవటం వలన వాహనాలను నడిపేవారికే కాకుండా రోడ్డుపై వెళ్ళేవారికి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ప్రయానికులు రోడ్డుపై వెళ్ళే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను ఎస్సై మోహన్ క ు వ వా ం్ వివరించారు.



# కామెర్ల మందు పంపిణీ తో "వెల్ల" కు విశ్వఖ్యాతి శతాబ్ది వేడుకలో మంత్రి సుభాష్








రామచంద్రపురం, ఏప్రిల్ 29(శ్రీచక్ర)పచ్చకామెర్లకు మందు ఇవ్వడం ద్వారా వెల్ల గ్రామం విశ్వఖ్యాతి పొందిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం నియోజవర్గం వెల్ల గ్రామంలో మంగళవారం రాత్రి జరిగిన వెల్ల కామెర్ల మందు వైద్యాలయం ' శతాబ్ది ఉత్సవ వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూఅపర ధన్వంతరి వైద్యరత్న, వెల్ల కామెర్ల మందు సృష్టికర్త గుండు బోగుల సూర్యరావు కామెర్ల వైద్య నిలయం శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మానవసేవే -మాధవ సేవ నినాదంతో 105 సంవత్సరాలుగా కామెర్లకు మందులు ఇస్తూ వెల్ల గ్రామం నుంచి విదేశాల వరకూ పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారన్నారు. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు,సినీ, రాజకీయ, అన్ని రంగాలకు చెందిన ప్రముఖులు సైతం "వెల్ల" వైద్య సేవలు పొందారు, పొందుతున్నారని ఇది రామచంద్రపురం నియోజవర్గ ప్రజలకు ఆనందకరమన్నారు .కామెర్ల మందు సృష్టికర్త శ్రీ గుండు భోగుల సూర్యరావు గారు 1900 సంవత్సరంలో జన్మించారని,1920 సంవత్సరం నుంచి కామెర్ల మందు పంపిణీ కేవలం అప్పట్లో కేవలం "పావలా"తో నామ మాత్రపు ధరతో ప్రారంభించటం గొప్ప విషయం అన్నారు. అప్పటినుండి నేటి వరకు లావాపేక్ష లేకుండా నామమాత్రపు రుసుముతో (10 రూపాయలుతో) లక్షలాది మందికి మందు పంపిణీ చేస్తూ ఖండాంతరాల్లో పేరు ప్రఖ్యాతులు సంపాదించారన్నారు. ఎన్నో అవార్డులు, రివార్డులు సొంతం చేసుకుని, పేరు ప్రఖ్యాతలు సంపాదించారన్నారు.1984 నుంచి వారి ఇద్దరు కుమారులు నాగయ్య కాపు, స్వామి నాయుడు, కుమార్తె పాముల వీర్రాజమ్మ లు మందు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. తర్వాత మూడవ తరం మనవళ్లు,మనవరాళు ్ళ కామెర్ల మందు పంపిణీ చేస్తూ వారసత్వాన్ని నిలబెట్టారని ప్రశంసించారు. వెల్ల మందు ద్వారా రామచంద్రపురం నియోజవర్గంకే గొప్ప పేరు తెచ్చారని అన్నారు.ప్రతి ఆదివారం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపడం వెల్ల వైద్య సేవలకు నిదర్శనమని ప్రస్తుతించారు. చిరకాలం ఈ వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. అనంతరం డిజిటల్, వెబ్సైట్ లాంచ్ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం మంత్రి సుభాష్ ను వైద్యాలయం ప్రముఖులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్య నిలయం ప్రముఖులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, పలువురు ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు



కోట ఏప్రిల్ 29 (శ్రీచక్ర) : కోట మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద నూతనంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మేరకు కోట ఎంపీపీ దాసరి అంజమ్మ,జడ్పిటిసి దాసరి.కోటయ్య లు చేతుల మీదుగా చలివేంద్రంలో భాగంగా త్రాగునీరు, మజ్జిగను ప్రారంభించారు. అనంతరం కోట ఎంపీపీ దాసరి అంజమ్మ,దాసరి కోటయ్యలు మాట్లాడుతూ స్థానిక కోట ఇంచార్జి ఎంపీడీవో గోపి ఆదేశాల మేరకు మండల కార్యాలయానికి పలు పనులు నిమిత్తం వచ్చే ప్రజల కోసం దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ నరేష్ బాబు,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఉన్నారు

## ఎన్ ఆర్ ఈ జి ఎస్ ఏ పి ఓ ను డ్వామా పీడీ కి సరెండర్

కోట ఏప్రిల్ 29 (శ్రీ చక్ర): కోట మండలంలో ఉపాధి హామీ పథకం ఏపీవో పూర్ణిమను తిరుపతి జిల్లా డ్రామా పీడీ కార్యాలయానికి సరెండర్ చేసినట్లు కోట ఇన్చార్జి ఎంపీడీవో గోపి తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జి గోపి మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరవడంతో సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి తిరుపతి జిల్లా పిడి శ్రీనివాస ప్రసాద్ రావు కు సరెండర్ చేసుకోమని సిఫారసు చేసామన్నారు. అంతేకాకుండా ఇటీవల ఉపాధి హామీ పథకం పనుల్లో లోపాలు ఉండడంతో పీడి వరప్రసాద్ రావు బహిరంగంగా ఏపీవోను నిలదీయడం అందరికీ తెలిసిందే. అయితే ఆ పనుల్లో లోపాలు గుర్తించడంతో తక్షణమే ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్లను సస్పెండ్ చేయడం జరిగింది. అయితే ఏపీ ఓ ను మాత్రం త్వరలో చర్యలు తీసుకుంటామని డ్రామా పీడీ శ్రీనివాస ప్రసాదరావు ఇదివరకే విలేకరుల సమక్షంలో తెలియజేశారు. ప్రస్తుతం ఆమెను బదిలీ చేస్తారా లేదా అనే కోణంలో కోట ప్రజలు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. ఏదేమైనప్పటికీ ఆమెను బదిలీ చేస్తారా లేదా ఇక్కడే ఉంచుతారా అనే విషయం అందరిలో సందిగ్ధంగా నెలకొంది. ఇప్పటికైనా తిరుపతి జిల్లా డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాదరావు కోట మండలంలో తరచుగా పర్యవేక్షణ చేసి ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా సక్రమంగా ప్రజలకు ఉపాధి కల్పించే విధంగా ఉపాధి హామీ పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోట మండల ప్రజలు కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ




కోట ఏప్రిల్ 29 (శ్రీ చక్ర ): గూడూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు గూడూరు నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 8 లక్షల 52 వేల 743 రూపాయిల 16 చెక్కులను గూడూరు శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కోట మండలం కొక్కుపాడు గ్రామానికి చెందిన పలగాటి. భాస్కర్ రెడ్డి 3,22,160,వీరారెడ్డి సత్రం గ్రామానికి చెందిన కోమరి.వేనయ్య కు 24064 రూపాయలు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్,టిడిపిసీనియర్నాయకులుపలగాటి.భాస్కర్ రెడ్డి,వెంకన్న పాలెం సర్పంచ్ కోకర్ల.మధు ఎంపిటిసి దారా. సురేష్ లు ఉన్నారు.

## సీఎం పర్యటించే ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్ పర్యటించారు.

ఆత్మకూరు ఏప్రిల్ 29. శ్రీ చక్ర. మంగళవారం ఉదయం ఆత్మకూరుకు విచ్చేసిన కలెక్టర్, ఎస్పీ ఆత్మకూరు బీసీ గురుకుల పాఠశాల వద్ద హెలీపాడ్, పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాట్లను, నారంపేట ఎంఎస్ఎంఈ పార్కు వద్ద పైలాన్ ఆవిష్కరణ, సభ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లకు సంబంధించి, భద్రతాపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు కలెక్టర్, ఎస్పీ పలు సూచనలు చేశారు. నెల్లూరుపాలెం గిరిజన కాలనీ వద్ద సీఎం స్వయంగా వెళ్లి పింఛన్ అందజేసే ఇంటిని, గిరిజనకాలనీని కలెక్టర్, ఎస్పీ సందర్శించారు. మేడే కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని నారంపేట ఎస్ఎంఈ పార్క్ – నెల్లూరుపాలెం మధ్యలో నిర్మిస్తున్న కళ్యాణ మండపం వద్ద భవన నిర్మాణ కార్మికులతో సీఎం మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకుంటారు. ఈ ప్రాంతాన్ని కూడా అధికారులు పరిశీలించారు. సీఎం పర్యటన ప్రదేశాల్లో ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క అధికారిని పర్యవేక్షణ అధికారిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆనంద్ బాధ్యతలు అప్పగించారు. ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులకు సహకరిస్తూ వారి సూచనల మేరకు సీఎం పర్యటన ప్రాంతాల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, ఎపిఐఐసి జడ్ఎం శివకుమార్, పరిశ్రమలశాఖ జిఎం మారుతీప్రసాద్, ఆర్అండ్‌బి ఎస్ఈ గంగాధర్, విద్యుత్‌శాఖ ఎస్ఈ విజయన్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఆత్మకూరు పర్యటన ఖరారు





ఆత్మకూరు ఏప్రిల్ 29. శ్రీ చక్ర..మే 1 వ తేదిన జిల్లాలోని ఆత్మకూరు లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన అధికారికంగా ఖరారు అయ్యింది. ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. ఆయన పర్యటన వివరాలు ఇలా వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం ఉదయం11:30 కు ఆత్మకూరు లోని బాలికల గురుకుల పాఠశాల లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరు కుంటారు. అక్కడ ముఖ్యమంత్రికి ప్రజా ప్రతినిధులు, అధికారులు స్వాగతం పలుకుతారు. అనంతరం 11:50 కు నెల్లూరుపాలెం కు చేరుకుని ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. 12:10 నుండి 12:30 వరకు నెల్లూరుపాలెం గ్రామం లోని బిల్డింగ్ వర్కర్స్ తో ముఖాముఖి మాట్లాడతారు. అనంతరం 12:35 కు నారంపేట ఏ పి ఐ ఐ సి కు చేరుకుని యం ఎస్ యం ఈ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 1:30 నుండి 3:00 వరకు ప్రజావేదిక లో స్థానికులతో ముఖాముఖి లో పాల్గొంటారు. అనంతరం 3:05 కు టిడ్కోగ్రౌండ్ కు చేరుకుని 4:35 వరకు పార్టీ క్యాడర్ తో మాట్లాడిన అనంతరం 4:40 కు హెలిప్యాడ్ కు చేరుకుని 5:45 కు ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నివాసానికి చేరుకుంటారు.

## సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి విద్యుత్ పొదుపు సామాజిక బాధ్యత

### ప్రతి నెల 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్




కర్నూలు, ఏప్రిల్ 29 (శ్రీచక్ర): ప్రతి కుటుంబానికి ఏడాదికి 15000 నుంచి 18 వేల వరకు ఆ ద జేసేందుకు ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయని పేద మధ్యతరగతి కుటుంబీకులు సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ -1 నాగప్రసాద్ కోరారు. మంగళవారం కర్నూలు నగరంలోని 48 వ వార్డు రోజా వీధిలో రోజా మహిళా ఐక్య సంఘం అధ్యక్షురాలు మిసాల సుమలత ఆధ్వర్యంలో పీఎం సూర్య ఘర్ ముఫ్తి బిజిలి యోజన పథకం పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కర్నూలు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-1 నాగ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 75 వేల కోట్ల పెట్టుబడితో ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారని సౌర విద్యుత్ ఉత్పాదనతో వినియోగదారులకు భారీ రాయితీలు ఉంటాయని, ప్రతి నెల 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ద్వారా కోటి గృహాలకు అందించడమే లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా రోజా మహిళ ఐక్య సంఘం అధ్యక్షురాలు మిసాల సుమలత మాట్లాడుతూ నేటి పొదుపు రేపటికి వెలుగు కావాలని ప్రతి ఒక్కరూ కరెంటును పొదుపుగా వాడుకోవాలని కోరారు, ఎల్ఈడీ బల్బులను వాడడం వల్ల కరెంటు బిల్లు తగ్గడమే కాకుండా కాలుష్యాన్ని తగ్గిన వారవుతారని విద్యుత్తు పొదుపు సామాజిక బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అస్లాం మునీర్, ముంతాజ్ షహనాజ్ శేషమ్మ, కర్రమ్మ చిట్టెమ్మ, వెంకట లక్ష్మ,మ్మ, త రణి తదితరులు పాల్గొన్నారు

## పింఛన్ లబ్ధిదారులతో మర్యాదపూర్వకంగా, మంచి ప్రవర్తన తో మెలగాలి

**పింఛన్ పంపిణీ లో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**పింఛన్ పంపిణీ అధికారులను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





కర్నూలు, ఏప్రిల్ 29 (శ్రీచక్ర): ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారులతో మర్యాదపూర్వకంగా, మంచి ప్రవర్తన తో మెలగాలని, పింఛన్ పంపిణీ లో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పింఛన్ పంపిణీ అధికారులను హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పెన్షన్ పంపిణీ పై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత పెన్షన్ పంపిణీ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పింఛన్ అందించిన అధికారి ప్రవర్తన ఎలా ఉంది, మీరు పింఛన్ తీసుకునేటప్పుడు ఏదైనా అవినీతిని గమనించారా అని రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేయించడం జరిగిందని, ఇందులో గత 3,4 నెలల్లో ఎక్కువ ఫిర్యాదులు వచ్చిన పెన్షన్ పంపిణీ అధికారులను సమావేశానికి పిలిచామని తెలిపారు.. 4000 మంది పెన్షన్ పంపిణీ అధికారులకు గాను 32 మందిపై మూడు సార్లు కంటే ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.. ఇకపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని, పెన్షన్ పంపిణీ చేసే అధికారులు జాగ్రత్తగా పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల కోసం మనం పని చేస్తున్నామని, ప్రజలు ఇచ్చే డబ్బుతోనే మనకు ప్రభుత్వం వేతనాలు ఇస్తుందని, కాబట్టి బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ హితవు పలికారు. పెన్షన్ లబ్ధిదారులతో మర్యాదగా మాట్లాడాలని, మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఐదు మంది సిబ్బంది మీద అవినీతికి పాల్పడినట్లు ఫిర్యాదులు వచ్చాయని, ప్రభుత్వం పేదలకు నెలకు 4000 రూపాయలు ఇస్తే అందులో నుంచి డబ్బు తీసుకోవడం చాలా ఘోరమైన పని అని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.. ఈ ఐదుగురి మీద విచారణ చేయాలని, డిఆర్ డి ఎ పిడి ని ఆదేశిస్తూ, అవినీతికి పాల్పడినట్లు రుజువైతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఫిర్యాదులు ఎందుకు వచ్చాయని పెన్షన్ పంపిణీ అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు.. కొన్ని సమస్యల గురించి వారు వివరించగా, పెన్షన్ పంపిణీ సమయంలో మీకు వస్తున్న ఇబ్బందులను ఎంపీడీవోలకు వ్రాతపూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. పెన్షన్ పంపిణీ సందర్భంగా గ్రామాల్లో ఆయా ప్రదేశాలకు టైమ్ స్లాట్ కేటాయించి, వారికి ముందే సమాచారం ఇచ్చి ఆ సమయానికి అక్కడికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్, వ్యవసాయ పనులకు వెళ్లే శ్రామికులకు ముందుగానే పెన్షన్ ఇచ్చే సమయాన్ని వారికి తెలియజేసి, వారికి పెన్షన్ పంపిణీ చేయాలని సూచించారు. అంతకుముందు జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ రమణారెడ్డి లు మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 2 లక్షల 38 వేల పెన్షన్లను ప్రతినెల పంపిణీ చేస్తున్నామని, ఇందులో ఎటువంటి అవినీతికి అవకాశం లేకుండా పంపిణీ చేయాలని, ప్రజల మనసు గెలుచుకునే విధంగా పంపిణీ చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. సమావేశంలో డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, జెడ్పిసిఈఓ నాసర రెడ్డి, ఫిర్యాదులు వచ్చిన పెన్షన్ పంపిణీ అధికారులు పాల్గొన్నారు.

## కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో "అంతర్జాతీయ నృత్య దినోత్సవం"

కాకినాడ,స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాల సమావేశ మందిరం లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన అంతర్జాతీయ నృత్య దినోత్సవం సంధర్భంగావాగ్దేవి నృత్య కళాశాల స్థాపకురాలుప్రముఖ కూచిపూడి నాట్య గురువులు కళ్యాణి తేజేశ్వరరావు ని డా అడ్డాల ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 29న జీన్-జార్జెస్ నోవెర్రే జన్మదినం సంధర్భంగా అంతర్జాతీయ నృత్య దినోత్సవం జరుపుకుంటామని, ఆయన ఆధునిక బ్యాలెట్ యొక్క "పితామహుడు" అని, ప్రపంచవ్యాప్తంగా ఈ తేదీన జరిగే కార్యక్రమాలు మరియు ఉత్సవాల ద్వారా నృత్య విద్యను ప్రోత్సహించడానికి ఈ రోజు కృషి చేస్తుందని అన్నారు. చాలా రకాల నృత్యాలను ఏరోబిక్ వ్యాయామాలుగా పరిగణించవచ్చని అవి హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించగలవని,బరువు నియంత్రణలో సహాయపడతాయని, ఒత్తిడిని తగ్గించి శారీరక దృఢత్వంతో అనుబంధించబడిన ఇతర ప్రయోజనాలను తీసుకురాగలవని తెలిపారు. నృత్య సాధన లో మొత్తం శరీర కదలికలు ఉండటం వలన, శ్వాసక్రియ, రక్త ప్రసరణ మొదలైన శరీరంలోని వివిధ వ్యవస్థల మెరుగైన పనితీరును అందిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లలను బాల్య దశ నుంచే శాస్త్రీయ నృత్యం లో శిక్షణ ఇప్పించినట్లయితే వారికి మంచి ఆరోగ్యం మరియు ఏకాగ్రత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు, డా శ్రీవల్లి, డా యేరూష, భవాని ,తేజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ న్యూస్


## వారి వల్లే నా కొడుకు సెంచరీ చేశాడు: వైభవ్ సూర్యవంశీ తండ్రి

రాజస్థాన్ రాయల్స్ చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీ శతకం సాధించడంపై అతని తండ్రి సంజీవ్ సూర్యవంశీ సంతోషం వ్యక్తం చేశారు. రాజస్థాన్ రాయల్స్ జట్టుతో పాటు హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, సపోర్ట్ స్టాఫ్‌కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి సహకారంతోనే తన కొడుకు కల నెరవేరిందని చెప్పారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ(38 బంతుల్లో 7 ఫోర్లు, 11 సిక్సర్లతో 101) విధ్వంసకర శతకంతో చెలరేగిన విషయంతో తెలిసిందే.35 బంతుల్లో సెంచరీ సాధించి టీ20 క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన అతి పిన్నవయస్కుడిగా వైభవ్ వరల్డ్ రికార్డ్ నమోదు చేశాడు. సూర్యవంశీ ధాటికి 210 పరుగుల భారీ లక్ష్యాన్ని రాజస్థాన్ రాయల్స్ 25 బంతులు మిగిలి ఉండగానే చేధించి 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ సీజన్‌లో 5 వరుస పరాజయాల తర్వాత విజయాన్నందుకుంది. ఈ సెంచరీతో సూర్యవంశీ పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతోంది.వైభవ్ సూర్యవంశీ సక్సెస్ వెనుక అతని తండ్రి సంజీవ్ సూర్యవంశీ శ్రమ ఎంతో ఉంది. వైభవ్‌ను క్రికెటర్‌గా తీర్చిదిద్దేందుకు తనకు ఉన్న పొలాన్ని కూడా అమ్మేశారు. ఆ త్యాగానికి ఫలితం దక్కడంతో ఆయన ఆనందానికి హద్దే లేకుండా పోయింది. బిహార్ క్రికెట్ అసోసియేషన్ షేర్ చేసిన వీడియోలో.. తన కొడుకు కెరీర్‌కు సహకరించిన వారికి సంజీవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.'వైభవ్ తన సెంచరీతో మా ఊరు, మా రాష్ట్రం బిహార్‌తో పాటు యావత్ దేశం గర్వపడేలా చేశాడు. మాకు ఇంతకన్నా సంతోషం లేదు. ఈ సెంచరీని మేం సెలెబ్రేట్ చేసుకుంటున్నాం. గత మూడు-నాలుగు నెలలుగా వైభవ్ ఆటపై పని చేసిన రాజస్థాన్ రాయల్స్‌కు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నాను. అలాగే వైభవ్ ఆటను మరింత మెరుగుపర్చిన హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో పాటు సపోర్ట్ స్టాఫ్‌కు నా కృతజ్ఞతలు.వైభవ్ కూడా చాలా కష్టపడ్డాడు. దాని ఫలితమే ఈ సెంచరీ. బిహార్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాకేష్ తివారికి కూడా ధన్యవాదాలు. పిన్న వయసులోనే బిహార్ దేశవాళీ టీమ్‌కు ఎంపిక చేసి తుది జట్టులో ఆడే అవకాశం ఇచ్చారు.'అని సంజీవ్ సూర్యవంశీ చెప్పుకొచ్చాడు.తన తల్లిదండ్రుల కారణంగానే తాను ఈ స్థాయిలో ఆడుతున్నానని వైభవ్ సూర్యవంశీ తెలిపాడు. తన ఆట కోసం తన తండ్రి పనిని వదులుకున్నాడని, తన అన్న ఆ బాధ్యతలు చేపట్టాడని చెప్పాడు. ఇల్లు గడవడానికి కష్టమైనా.. తన తండ్రి అండగా నిలిచాడని సూర్యవంశీ పేర్కొన్నాడు.



## వైభవ్ సూర్యవంశీ హోమ్ వర్క్ చేస్తున్న రాహుల్ ద్రవిడ్?

రాజస్థాన్ రాయల్స్ చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీ టాక్ ఆఫ్ ది నేషన్‌గా నిలిచాడు. దేశంలో ఎవర్నీ కదిలించినా.. ఏ సోషల్ మీడియా వేదిక చూసినా.. ఈ 14 ఏళ్ల కుర్రాడి గురించే చర్చ జరుగుతుంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ(38 బంతుల్లో 7 ఫోర్లు, 11 సిక్సర్లతో 101) విధ్వంసకర శతకంతో చెలరేగాడు. 35 బంతుల్లో సెంచరీ సాధించి టీ20 క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన అతి పిన్నవయస్కుడిగా వరల్డ్ రికార్డ్ నమోదు చేశాడు.సూర్యవంశీ ధాటికి 210 పరుగుల భారీ లక్ష్యాన్ని రాజస్థాన్ రాయల్స్ 25 బంతులు మిగిలి ఉండగానే చేధించి 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ సీజన్‌లో 5 వరుస పరాజయాల తర్వాత విజయాన్నందుకుంది. వైభవ్ సూర్యవంశీ సెంచరీతో ఆ జట్టు ఆటగాళ్లు ఎగిరి గంతేసారు. ఎప్పుడూ ప్రశాంతంగా కనిపించే రాహుల్ ద్రవిడ్ సైతం గట్టిగా అరుస్తూ సంబరాలు చేసుకున్నాడు. లెగ్ ఫ్రాక్చర్ కావడంతో వీల్ చైర్ సాయంతో హెడ్ కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రాహుల్ ద్రవిడ్.. సూర్యవంశీ సెంచరీ చేసిన ఆనందంలో ఆ విషయం మరిచి ఎగిరి గంతేసాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.రాహుల్ ద్రవిడే కాదు.. గుజరాత్ టైటైన్స్ ఆటగాళ్లు సైతం సూర్యవంశీకి స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. అయితే సూర్యవంశీ బ్యాటింగ్ సందర్భంగా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ నోట్ బుక్స్‌లో ఏదో రాస్తూ కనిపించాడు. బహుషా అతని బ్యాటింగ్ లోపాలను నోట్ చేసుకొని ఉండొచ్చు. అయితే ఇందుకు సంబంధించిన ఫొటో నెట్టింట వైరల్ కాగా.. ఫ్యాన్స్ ఫన్నీ కామెంట్ చేస్తున్నారు. వైభవ్ సూర్యవంశీ హోమ్ వర్క్ రాహుల్ ద్రవిడ్ చేస్తున్నారని ఫన్నీగా పోస్ట్‌లు పెడుతున్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్‌లు నెట్టింట నవ్వులు పూయిస్తున్నాయి.ప్రస్తుతం వైభవ్.. బీహార్, తాజ్‌పూర్‌లోని డాక్టర్ ముక్తేశ్వర్ సిన్హా మోడెస్టీ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. క్రికెట్ కారణంగా అతను తన చదవుపై పూర్తిగా దృష్టి పెట్టలేకపోతున్నాడు. క్రికెట్ టోర్నీలు లేని సమయంలో మాత్రమే స్కూల్‌కు వెళుతున్నాడు. అయితే చదువు, ఆటను వైభవ్ బ్యాలెన్స్ చేస్తున్నాడని అతని చిన్ననాటి కోచ్ బ్రజేష్ మీడియాకు తెలిపారు.






## వైభవ్ విధ్వంసం.. శుభ్‌మన్ గిల్‌కు భయం! జడేజా ఆగ్రహం!

రాజస్థాన్ రాయల్స్ చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర శతకంపై గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. లక్ కలిసి రావడంతో వైభవ్ సూర్య వంశీ సెంచరీ చేశాడని మ్యాచ్ అనంతరం శుభ్‌మన్ గిల్ అన్నాడు. ఈ కామెంట్స్‌పై భారత మాజీ క్రికెటర్ అజేయ జడేజాతో పాటు అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 14 ఏళ్ల వయసులో సెంచరీ చేయడం అంటే మాములు విషయం కాదని, కేవలం అదృష్టంతో ఇలాంటి ఇన్నింగ్స్‌లు ఆడలేరని శుభ్‌మన్ గిల్ పేరు ప్రస్తావించకుండా జడేజా చురకలంటించాడు.ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ(38 బంతుల్లో 7 ఫోర్లు, 11 సిక్సర్లతో 101) సెంచరీతో చెలరేగాడు. కేవలం 35 బంతుల్లో సెంచరీ సాధించి టీ20ల్లో అత్యంత పిన్న వయస్కుడిగా వరల్డ్ రికార్డ్ సాధించాడు. అతని విధ్వంసకర బ్యాటింగ్‌తో ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన శుభ్‌మన్ గిల్.. పవర్ ప్లేలోనే సూర్యవంశీ, యశస్వి జైస్వాల్ తమ విజయాన్ని లాగేసుకున్నారని చెప్పాడు. సూర్యవంశీ బ్యాటింగ్ గురించి హోస్ట్ ప్రశ్నించగా.. 'ఈ రోజు వైభవ్ సూర్యవంశీది. అతని హిట్టింగ్ అద్భుతం. తనకు కలిసొచ్చిన రోజును అతను అద్భుతంగా ఉపయోగించుకున్నాడు.'అని గిల్ చెప్పుకొచ్చాడు.అయితే ఈ వ్యాఖ్యలను అజయ్ జడేజా తప్పుబట్టాడు. 14 ఏళ్ల వయసులో కేవలం అదృష్టంతో అలాంటి ఇన్నింగ్స్ ఆడలేరని, దాని వెనుక ఎంతో కృషి, ప్రతిభ ఉందని గిల్ పేరు ప్రస్తావించకుండా జడేజా చురకలు అంటించాడు.'14 ఏళ్ల వయసులో ఇలా ఆడటం, సెంచరీ చేయడం మామలు విషయం కాదు. కేవలం అదృష్టంతోనే ఇలా ఆడలేరు. ఈ ఇన్నింగ్స్ వెనుక ఆ కుర్రాడి ప్రతిభ, కృషి ఉంది. అతను ఆడిన తీరు అద్భుతం. అతని మానసిక ధ్రుఢత్వం అమోఘం. ఓ కుర్రాడి అద్భుతమైన ప్రదర్శన కేవలం అదృష్టంగా చూడటం సరికాదు.'అని జడేజా అభిప్రాయపడ్డాడు. ఫ్యాన్స్ సైతం గిల్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. వైభవ్ సూర్యవంశీ విధ్వంసతో శుభ్‌మన్ గిల్‌కు తుది జట్టులో చోటు పోతుందేమోననే భయం పట్టుకుందని, దాంతోనే అతని ఆటను తక్కువ చేసేలా మాట్లాడాడని విమర్శలు గుప్పిస్తున్నారు.






## మా అమ్మ రోజుకు మూడు గంటలే నిద్రపోయేది : యువ క్రికెటర్




తాను ఇప్పటివరకు సాధించిన ప్రతి విజయం వెనుక తన తల్లిదండ్రుల కష్టం ఉందని ఐపీఎల్ లో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశి అన్నాడు. రాజస్థాన్ రాయల్స్ జట్టు తరపున ఆడుతున్న వైభవ్.. సోమవారం గుజరాత్ తో జరిగిన మ్యాచ్‌లో సంచలన ఇన్నింగ్స్ ఆడాడు. 35 బంతుల్లో సెంచరీ బాది రాజస్థాన్ గెలుపులో కీలకపాత్ర పోషించాడు.వైభవ్ ఇన్నింగ్స్‌పై ప్రశంసలు వెల్లువెత్తాయి. పలువురు క్రీడారంగ ప్రముఖులు వైభవ్‌ను అభినందనల్లో ముంచెత్తారు. అయితే ఇప్పుడు తాను అందుకుంటున్న ఈ అభినందనలు తనకంటే తన తల్లిదండ్రులకే ఎక్కువ చెందుతాయని వైభవ్ వ్యాఖ్యానించాడు. ఇప్పుడు తాను ఇలా ఉన్నానంటే.. అందుకు కారణం తన తల్లిదండ్రులేనని చెప్పాడు. తనకు కోసం అమ్మ వేకువజామునే నిద్ర లేచేదని గుర్తుచేశాడు.వేకువజామునే లేచి తన ప్రాక్టీస్ కోసం ఆహారం సిద్ధం చేసి పంపించేదని, ఆమె కేవలం మూడు గంటలు మాత్రమే నిద్ర పోయేదని వైభవ్ చెప్పాడు. తన కోసం తన తండ్రి ఉద్యోగాన్ని వదిలేశాడని తెలిపారు. కుటుంబం కోసం తన అన్నయ్య పని చేశాడని, తాము చాలా కష్టాలు పడ్డామని అతను గుర్తుచేసుకున్నాడు. ఎలాంటి సందర్భమైనా తన తండ్రి తనకు మద్దతుగా నిలిచాడని చెప్పాడు.ఇప్పుడు మీరంతా చూస్తున్న ఫలితం, విజయం కేవలం తన అమ్మానాన్నల వల్లే వచ్చిందని వైభవ్ అన్నాడు. వైభవ్ మాట్లాడిన వీడియోను ఐపీఎల్ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు.

## ఎల్‌వోసీ వద్ద క్వాడ్‌కాప్టర్‌ను కూల్చివేసిన పాకిస్థాన్ ఆర్మీ



ఇస్లామాబాద్: నియంత్రణ రేఖ వద్ద భారత్‌కు చెందిన క్వాడ్‌కాప్టర్‌ను పాకిస్థాన్ ఆర్మీ కూల్చివేసింది. ఎల్వోసీ వద్ద ఎయిర్‌స్పేస్ ఉల్లంఘించినట్లు పాక్ వెల్లడించింది. ఓ డ్రోన్ తరహాలో క్వాడ్‌కాప్టర్ పనిచేస్తుంది. బింబేర్‌లోని మన్నావార్ సెక్టార్‌లో క్వాడ్‌కాప్టర్‌తో నిఘా చేపడుతున్న సమయంలో దాన్ని కూల్చివేసినట్లు పాకిస్థాన్ ఆర్మీ పేర్కొన్నది. ఎటువంటి ఉల్లంఘనలకు పాల్పడినా, వాటిని తిప్పికొట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పాకిస్థాన్ ఆర్మీ పేర్కొన్నది.మరో వైపు ఇండియాలో ఉన్న పాకిస్థానీలు తిరిగి స్వదేశం వెళ్తున్నారు. వాఘా బోర్డర్ మార్గంలో కొందరు వెళ్లారు. ఓ దౌత్యవేత్తతో పాటు ఏడుగురు సిబ్బంది వాఘా బోర్డర్ రూట్లో పాక్‌లోకి ప్రవేశించారు. పాకిస్థాన్ దౌత్యవేత్త సోహెల్ ఖామర్‌తో పాటు నలుగురు సిబ్బంది లాహోర్‌కు చేరుకున్నట్లు అధికారులు వెల్లడించారు. దౌత్య కార్యాలయ సిబ్బందితో పాటు వాళ్ల ఫ్యామిలీలు కూడా పాక్‌కు చేరుకుంటున్నారు.

## కొడుకు కోసం భూమి అమ్మిన తండ్రి.. ఆ పిల్లోడే ఇప్పుడు ఐపీఎల్ సెన్సేషన్

జైపూర్ : వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్‌లో సెన్సేషన్ క్రియేట్ చేశాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో.. ఈ రాజస్థాన్ ప్లేయర్ ఫాస్టెస్ట్ సెంచరీ కొట్టేశాడు. 14 ఏళ్ల వయసులోనే సెంచరీ చేసిన ఐపీఎల్ ప్లేయర్‌గా రికార్డుకెక్కాడు. బీహార్‌కు చెందిన ఈ చిచ్చరపిడుగు.. ఐపీఎల్ వేలంలోనే చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. ఈ పిల్లోడిని సొంతం చేసుకునేందుకు రాజస్థాన్ రాయల్స్ జట్టు కోటి వెచ్చించింది. వైభవ్‌ను క్రికెటర్‌గా తీర్చిదిద్దేందుకు అతని పేరెంట్స్ చాలా కష్టపడ్డారు. చబ్బీ చబ్బీ బుగ్గలున్న ఈ కుర్రాడు ప్రస్తుతం 14 ఏళ్ల 32 రోజులు మాత్రమే ఉన్నాడు. అయితే గుజరాత్‌తో మ్యాచ్లో అతను 35 బంతుల్లోనే సెంచరీ కొట్టేశాడు. అతని వీర బాదుడుకు గుజరాత్ బౌలర్లు ముఖం తేలేశారు.బీహార్‌లోని సమస్తిపుర్ ఇతని స్వస్థలం. అక్కడి నుంచి సూర్యవంశీ క్రికెట్ జర్నీ స్టార్ట్ అయ్యింది. టీ20 క్రికెట్‌కు కావాల్సిన ట్యాలెంట్ అతనిలో ఉంది. భారీ షాట్లు ఈజీగా ఆడేస్తున్నాడు ఈ చిన్నోడు. పవర్‌ఫుల్ సిక్సర్లను అలవోకగా బాదేస్తున్నాడు. పాట్నా క్రికెట్ ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో వైభవ్ చాలా శ్రమించాడు. పదేళ్ల వయసు నుంచే అతను రోజుకు 600 బంతులు ఆడేవాడు. 16 నుంచి 17 ఏళ్ల వయసున్న బౌలర్లను నెట్స్‌లో ఎదుర్కొనేవాడు. తండ్రి సంజీవ్ సూర్యవంశీ కొడుకు కోసం ఎక్స్‌ట్రా టిఫిన్ బాక్సులు తెచ్చేవాడు. ప్రాక్టీస్ చేస్తున్న వారి కోసం 10 అదనపు టిఫిన్ బాక్సులు తెచ్చేవాడట.వైభవ్ క్రికెట్ ఆశల్ని తీర్చేందుకు తండ్రి ఏకంగా తన భూమిని అమ్మేశాడు. వ్యవసాయ భూమిని అమ్మి కొడుకు కోసం ఖర్చు చేశాడు. గుజరాత్‌తో మ్యాచ్‌లో అతను కొట్టిన సెంచరీలో 11 సిక్సర్లు, ఏడు ఫోర్లు ఉన్నాయి. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు అతను మూడు మ్యాచ్‌లు ఆడాడు. అయితే టోర్నీలో ఎదుర్కొన్న ఫస్ట్ బంతికే అతను సిక్సర్ కొట్టాడు. భారీ షాట్లు ఈజీగా ఆడేస్తున్న వైభవ్.. 3 మ్యాచుల్లో 151 రన్స్ చేశాడు. బ్యాటింగ్ సగటు 75.50 కాగా, స్ట్రయిక్ రేట్ 222.05గా ఉంది.బీహార్ తరపున దేశవాళీ ఆడుతున్నాడు వైభవ్? మార్చి 27, 2011లో జన్మించాడు. 2024 జనవరి లో అతను ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. అప్పుడు అతని వయసు 12 ఏళ్ల 284 రోజులు. ఆస్ట్రేలియాతో చెన్నైలో జరిగిన అండర్ 19 క్రికెట్ మ్యాచ్‌లో వైభవ్ కేవలం 58 బంతుల్లో సెంచరీ బాదాడు. అండర్19 ఆసియాకప్‌లో 5 మ్యాచుల్లో అతను 176 రన్స్ చేశాడు.



# పుచ్చకాయ తిన్న వెంటనే ఈ పదార్థాలు తింటే అంతే సంగతులు.. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!



వేసవి వచ్చిందంటే చాలు... దాహార్తిని తీర్చే చల్లని పుచ్చకాయ గుర్తొస్తుంది. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి, శరీరాన్ని హైడ్రేట్ చేసుకోవడానికి పుచ్చకాయ ఒక అద్భుతమైన వరం. రుచికరంగా ఉండటమే కాదు, ఈ పండులో నీటి శాతం దాదాపు 92% వరకు ఉంటుంది. విటమిన్లు ం, అ, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలకు ఇది మంచి వనరు. గుండె ఆరోగ్యానికి, చర్మ సౌందర్యానికి, కంటి చూపుకు కూడా పుచ్చకాయ ఎంతో మేలు చేస్తుంది. తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది మంచి ఎంపిక. అయితే, ఇంత ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని అనారోగ్య సమస్యలు తప్పవని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామందికి తెలియని విషయం ఏమిటంటే, పుచ్చకాయ తిన్న వెంటనే కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ దెబ్బతిని, కడుపు సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమయ్యే పండు. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే ఇతర పదార్థాలతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో అసౌకర్యం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. పుచ్చకాయ తిన్న వెంటనే ఏమేమి తినకూడదంటే: నీళ్లు తాగడం: పుచ్చకాయలో ఇప్పటికే నీటి శాతం చాలా ఎక్కువ. దీన్ని తిన్న వెంటనే మళ్ళీ నీళు తాగడం వల్ల కడుపులో నీటి నిల్వ మరింత పెరిగి, జీర్ణ ఎంజైమ్స్ పలుచబడిపోతాయి. దీనివల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి, పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల వరకు నీళ్లు తాగడం మానుకోవాలి. పాల ఉత్పత్తులు: పుచ్చకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. పాల పదార్థాలు, పుచ్చకాయ కలిసినప్పుడు కడుపులో రసాయన ప్రతిస్పందన జరిగి, జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు లేదా లూజ్ మోషన్స్ వంటి సమస్యలు రావొచ్చు. అందుకే పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట లేదా రెండు గంటల వ్యవధి ఇచ్చి పాల ఉత్పత్తులు తీసుకోవడం మంచిది. ఖీవఇనీఎఎవనిటవట రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు"పోటీన్ అధికంగా ఉండే ఆహారాలు: పప్పులు, మాంసం, చేపలు వంటి ప్రోటీన్ ఎక్కువగా ఉండే పదార్థాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. పుచ్చకాయ త్వరగా జీర్ణమై, కడుపులో నుంచి ముందుకు కదలడానికి సిద్ధంగా ఉంటుంది. ఇలాంటి సమయంలో నెమ్మదిగా జీర్ణమయ్యే (ప్రోటీన్ ఫుడ్స్ తీసుకుంటే, పుచ్చకాయ జీర్ణ క్రియకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది కడుపులో అజీర్ణం, పులియడం), గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలకు దారితీస్తుంది. జిడ్డుగా ఉండే ఆహారాలు: వేపుళ్ళు, ఫ్రైడ్ ఫుడ్స్, మిఠాయిలు వంటి జిడ్డుగా ఉండే లేదా కొవ్వు అధికంగా ఉండే పదార్థాలు కూడా పుచ్చకాయ తిన్న వెంటనే తీసుకోకూడదు. కొవ్వు పదార్థాలు చాలా నెమ్మదిగా జీర్ణమవుతాయి. పుచ్చకాయ త్వరగా జీర్ణమయ్యే ప్రయత్నంలో ఉండగా, ఈ కొవ్వు పదార్థాలు జీర్ణ వ్యవస్థను మరింత నెమ్మదిస్తాయి. దీనివల్ల కడుపులో భారంగా అనిపించడం, అజీర్ణం, అసౌకర్యం వంటివి కలుగుతాయి. ఇతర పండ్లు: చాలామంది పండ్లను కలిపి తినడం చేస్తుంటారు. అయితే, పుచ్చకాయను ఎప్పుడూ విడిగా తీసుకోవడం ఉత్తమం అని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పుల్లగా ఉండే పండ్లు లేదా త్వరగా జీర్ణమయ్యే ఇతర పండ్లతో కలిపి వెంటనే తినకూడదు. వివిధ పండ్లు వేర్వేరు సమయాల్లో, వేర్వేరు రేట్లలో జీర్ణమవుతాయి. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమవుతుంది. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే లేదా ఆమ్లత్వం ఎక్కువగా ఉండే పండ్లతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో పులియబెట్టే ప్రక్రియ జరిగి, గ్యాస్, కడుపు నొప్పి, అజీర్ణం వంటి సమస్యలు రావొచ్చు. పండ్లు తినేటప్పుడు ఒకే రకం పండు తినడం లేదా పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట వ్యవధి ఇవ్వడం ఉత్తమం. ఎంతో ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని ఇబ్బందులు తప్పవు. పుచ్చకాయలోని పూర్తి ప్రయోజనా లను పొందాలంటే, అది తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల నుంచి ఒక గంట వరకు ఏమీ తినకుండా ఉండటం మంచిది. ఈ చిన్న జాగ్రత్త పాటించడం వల్ల మీ జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది, పుచ్చకాయలోని పోషకాలు శరీరానికి పూర్తిగా అందుతాయి. పుచ్చకాయను ఆస్వాదిస్తూనే, ఈ జాగ్ర త్తలు పాటించి ఆరోగ్యంగా ఉండండి!

# నల్ల శనగల ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అసలే వదిలిపెట్టరు! ః

మన శరీర ఆరోగ్యానికి దోహదం చేసే ఆహారాలలో నల్ల శనగలు ఒకటి . నానబెట్టిన నల్లశనగలు ఒక వంద గ్రాములు కనుక మీరు తిన్నట్లయితే శక్తి పెరిగి జీర్ణవ్యవస్థ మెరుగుపడి కండరాలు బలంగా మారుతాయి. ఆ రోజంతా మంచి ఎనర్జీతో ఉత్సాహంగా ఉంటారు . అంతేకాదు మీ శరీరానికి కావలసిన అన్ని రకాల ప్రోటీన్లు ఈ నల్ల శనగలలో పుష్కలంగా ఉండటం వలన అలసట రాదు. నల్ల శనగలతో ఆరోగ్యం అధిక బరువుతో, చెడు కొలెస్ట్రాల్ కలిగి ఇబ్బంది పడుతున్న వారికి సన్న బడటానికి, అధిక బరువుతో పాటు కొలెస్ట్రాల్ తగ్గడానికి నానబెట్టిన నల్ల శనగలు బాగా దోహదపడతాయి. మలబద్ధక నివారణకు మంచి ఉపయోగం ఉంటుంది. నల్ల శనగలలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. రోజు ఒక అరకప్పు నానబెట్టిన నల్ల శనగలు ఒక వారం రోజుల పాటు క్రమం తప్పకుండా తింటే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యం, బ్లడ్ షుగర్ కు నల్ల శనగలు నల్ల శనగలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మిటమిన్ బీ 6, మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉండి మెదడు మరియు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచటం కోసం నల్ల శనగలు ఉపయోగపడుతున్నాయి. బ్లడ షుగర్ ని నియంత్రించేందుకు నల్ల శనగలు అత్యద్భుతంగా పనిచేసే మంచి ఆహారంగా చెప్పుకోవచ్చు. కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలకు ఉపశమనం కలుగుతుంది.. ముఖ్యంగా మల బద్ధకంతో బాధపడేవారికి మంచి ఫలితాలు ఉంటాయి.. నల్ల శనగలతో ఈ లాభాలు కూడా నల్ల శనగలతో గుండెకు రక్త ప్రసరణ బాగా జరిగి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. నరాల బలహీనత ఉన్న వారికి దివ్య ఔషధంగా ఇది ఉపయోగపడుతుంది. ఎన్నో మానసిక సమస్యలకు, నరాల బలహీనత, నరాల సమస్యలకు నల్ల శనగలు ఉపయుక్తం. నానబెట్టిన నల్ల శనగలు తింటే మంచి రిజల్ట్ వస్తుందని చెప్తున్నారు. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "పాకిస్థాన్ కు బిగ్ షాక్.. రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు" 2-3 లీటర్లు 1-2 లీటర్లు 4-5 లీటర్లు సరిపడా తాగితే చాలు శక్తికి నల్ల శనగలు శనగలు కాల్షియం, ఫాస్ఫరస్ వంటి మంచి పోషకాలను కలిగి ఉండటం వల్ల ఎముకలు బలంగా ఉంటాయి. శనగలు చర్మ ఆరోగ్యానికే కాదు, జుట్టు ఆరోగ్యానికి కూడా దోహదం చేస్తుంది. శనగలు శరీరానికి తగినంత శక్తిని ఇవ్వటానికి సహాయపడతాయి.



# ఐరన్, కాల్షియం లోపంతో బాధపడుతున్నారా.. అయితే ఈ సూపర్ ఫుడ్ ట్రై చేయండి!

మన సంప్రదాయ ఆహారంలో రాగులకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో, రాగులను రోజూవారీ ఆహారంలో విరివిగా ఉపయోగిస్తారు. వీటిని పేద ప్రజల ఆహారంగా భావించినప్పటికీ, పోషకాల విషయంలో ఇవి ఏ మాత్రం తక్కువ కాదు. నిజానికి, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న రాగులు, నేడు ఆరోగ్య స్పృహ కలిగిన వారి ఆహారంలో ఒక భాగంగా మారుతున్నాయి. రాగులు పోషకాల గని. వీటిలో కాల్షియం, ఐరన్ మాత్రమే కాదు, ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు , ఇతర ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. 100 గ్రాముల రాగులలో 344 మి.గ్రా కాల్షియం ఉంటుంది. ఐరన్ 3.9 మి.గ్రా, ఫైబర్ 11 గ్రాములు , ప్రోటీన్ 7.3 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 72 గ్రాములు, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, జింక్ వంటివి అధికంగా ఉంటాయి. దీనిలో బి విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు కూడా లభిస్తాయి. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" కాల్షియం పెంచడంలో సహాయం: రాగులు శరీరంలో కాల్షియం , ఐరన్ స్థాయిలను పెంచడానికి నిజంగానే సహాయపడతాయి. వీటిల్లో కాల్షియం చాలా ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇతర ధాన్యాలతో పోలిస్తే, రాగులలో 5 నుండి 10 రెట్లు ఎక్కువ కాల్షియం ఉంటుంది. పాలు, పాల ఉత్పత్తులు తినని వారికి రాగులు ఒక గొప్ప ప్రత్యామ్నాయం. కాల్షియం ఎముకలు , దంతాల ఆరోగ్యానికి చాలా అవసరం. పిల్లలు, వృద్ధులలో ఎముకలు బలహీనపడకుండా రాగులు సహాయపడతాయి. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులను నివారించడంలో కూడా ఉపయోగపడతాయి. కాల్షియం కండరాల సంకోచానికి కూడా అవసరం. రాగులు కండరాలు సక్రమంగా పనిచేయడానికి సహాయపడతాయి. ఐరన్ పెంపు రాగులలో ఐరన్ కూడా గణనీయమైన మొత్తంలో ఉంటుంది. ఇది రక్తహీనత (అనీమియా) సమస్యను నివారించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళలు , పిల్లలలో ఐరన్ లోపం సర్వసాధారణం. రాగులను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఐరన్ స్థాయిలను పెంచుకోవచ్చు. ఐరన్ శరీరంలోని కణాలకు ఆక్సిజన్‌ను చేరవేయడానికి అవసరం. తగినంత ఐరన్ లేకపోతే, అలసట, నీరసం వంటి సమస్యలు వస్తాయి. రాగులు ఐరన్ స్థాయిలను పెంచి, శక్తిని అందిస్తాయి. ఐరన్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతుంది. రాగులు శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

# అందంతో పాటు ఆరోగ్యం కావాలంటే ఈ జ్యూస్ తాగండి!



సహజంగా ఆకుకూరల్లో లభించే పోషకాలు, మిటమిన్లు ఇతర ఏ కూరగాయల్లోనూ అంతగా లభించవు. ఆకు కూరలు తినడం ఆరోగ్యానికి మంచిది అని డాక్టర్లు చెబుతుంటారు..మరి అవే ఆకు కూరలను జ్యూస్ చేసుకొని తాగితే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఆకుకూరలలో పాలకూరకు ఒక ముఖ్యమైన స్థానం ఉంది. పాలకూర పుష్కలంగా పోషకాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. పాలకూర జ్యూస్ తో ఈ సమస్యలకు చెక్ పాలకూరను జ్యూస్ చేసుకొని తాగడం వలన మనకు పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్లు కావలసినన్ని లభిస్తాయి.. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయి ,చర్మం పొడిబారకుండా ,ముడతలు రాకుండా కాపాడతాయి. పాలకూరలో మిటమిన్ ఏ కంటి చూపు సమస్య ఉన్నవారికి, రే చీకటితో బాధపడేవారికి ఉపయోగపడుతుంది . కాబట్టి పాలకూర జ్యూస్ తాగడం వలన ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చు. పాలకూర జ్యూస్ తో హైబీపీ నియంత్రణ పుట్టిన పసి పిల్లలకు పాలిచ్చే తల్లులకు పాల ఉత్పత్తి పెరగడం కోసం పాలకూర జ్యూస్ తాగితే ప్రయోజనం ఉంటుంది. పాలకూర జ్యూస్ వలన పాల ఉత్పత్తి పెరుగుతుంది.. పాలకూర జ్యూస్ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందడమే కాకుండా రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. పాలకూరలో పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి . ఇది హైపర్ టెన్షన్ ను తగ్గిస్తుంది గుండె ఆరోగ్యానికి పాలకూర జ్యూస్ మెదడు పనితీరుని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని అరికడుతుంది. కాలేయ వ్యాధులను దూరం చేస్తుంది. మలబద్దక సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది.పాలకూర జ్యూస్ ను డైలీ కాకపోయిన్ వారంలో ఒకటి రెండు సార్లు తాగితే క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు ముందుగానే జాగ్రత్త పడొచ్చని వైద్య నిపుణులు చెప్తున్నారు. పాలకూర జ్యూస్ తాగటం గుండె సంబంధిత వ్యాధుల నుండి విముక్తి కలిగిస్తుంది. బార్లీ నీళ్ళతో బీపీ, షుగర్ కంట్రోల్.. ఇంకా బోలెడు బెనిఫిట్స్.. వదిలిపెట్టొద్దు! పాలకూర జ్యూస్ తో అందం, ఆరోగ్యం పాలకూర జ్యూస్ తో చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టుకు బలం చేకూరుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.త్వరగా వృద్ధాప్య ఛాయలు రాకుండా ఉంటాయి. పాలకూర జ్యూస్ మన చర్మం ముడతలు రాకుండా చేస్తుంది.అందం, ఆరోగ్యం రెండింటినీ ఇచ్చే పాలకూరను జ్యూస్ రూపంలోనూ, స్మూతీ రూపంలోనూ చేసుకుని తీసుకుంటే మంచిది.

# ఎండాకాలం.. చల్లచల్లగా ఐస్ వేసిన జ్యూస్ లు తాగుతున్నారా? జాగ్రత్త!



ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. ఎండాకాలంలో చల్లచల్లని కూల్ కూల్ గా ఉండే జ్యూసులు తాగడాన్ని చాలామంది ఇష్టపడుతుంటారు. ఇంట్లో జ్యూసులు తయారు చేసుకోలేని వారు, బయట జ్యూస్ పాయింట్ల మీద ఆధారపడుతుంటారు. అయితే జ్యూస్ పాయింట్స్ వద్ద తయారు చేసే జ్యూసులు ఏమాత్రం మంచిది కాదని, వాటిలో వినియోగించే ఐస్ తో కూడా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రా ఐస్ వేసిన జ్యూస్ లతో అనారోగ్యాలు సాధారణంగా మంచినీళ్లతో ఇంట్లో తయారు చేసుకునే ఐస్ క్యూబ్స్ బాగానే ఉంటాయి. కానీ బయట జ్యూస్ పాయింట్ల వద్ద దొరికే రా ఐస్ మాత్రం అనేక ఆరోగ్య ప్రమాదాలకు కారణమని చెప్పొచ్చు. దీనిని శుభ్రమైన నీళ్లతో తయారు చేయకపోవడం వల్ల, వీటిలో కలుషితాలు, మలినాలు ఉండే అవకాశం ఉంటుంది. రా ఐస్ లో హానికరమైన బ్యాక్టీరియా ఉండడంవల్ల ఇది అనేక రోగాలకు కారణమవుతుంది. . ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఐస్ వేసిన జ్యూస్ లతో ఈ అనారోగ్య సమస్యలు రా ఐస్ లో నోరో వైరస్, ఈకోలీ వంటి బ్యాక్టీరియా ఉంటాయి. ఇవి వ్యాధి కారకాలుగా చెప్పవచ్చు. అయితే ఈ రా ఐస్ తో తయారు చేసిన జ్యూసులు తాగినప్పుడు జీర్ణ సంబంధితమైన సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. వీటితో గొంతు నొప్పి, దగ్గు, జలుబు వంటి సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. వాంతులు , విరోచనాలు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు కూడా రావచ్చు. బయట జ్యూస్ పాయింట్ల వద్ద జ్యూస్ తాగొద్దు ఆస్తమా, బ్రాంకైటిస్, సైనస్ వంటి సమస్యలు ఉన్నవారు ఈ రా ఐస్ తో తయారు చేసినటువంటి జ్యూసులు తాగకుండా ఉంటేనే మంచిది. విపరీతమైన ఎండల్లో తీవ్రమైన దాహంతో ఉన్నవాళ్లు జ్యూస్ పాయింట్స్ వద్దకు వెళ్లి చల్ల చల్లగా వేసిన ఐస్ తో ఉన్న జ్యూస్లను ఒకటికి రెండు గ్లాసులు తాగుతూ ఉంటారు. ఇది తీవ్ర ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందని, సాధ్యమైనంత వరకు బయట జ్యూస్ లు తాగకుండా ఉంటేనే మంచిదని చెబుతున్నారు. ఒక జ్యూస్ లు మాత్రమే కాదు బయట రా ఐస్ తో తయారు చేసిన ఏ పానీయాలను తాగకుండా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు.

## ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా?

ఖర్జూరం.. తీయటి రుచికి, మెత్తటి స్పర్శకు మారుపేరు. ఎడారి ప్రాంతపు బంగారంగా పిలువబడే ఈ ఫలం ఎన్నో పోషక విలువలతో నిండి ఉంటుంది. తక్షణ శక్తిని అందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే చాలామంది ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటారు. అయితే, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. లేదంటే కొన్ని ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎవరు ఆ ఖర్జూరం తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర స్థాయిల పెంపు: ఖర్జూరంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) అధికంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఒకవేళ తినాలనిపిస్తే, వైద్యుల సలహా మేరకు చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. వారి డైట్‌లో భాగంగా ఇతర ఆహారాలను బ్యాలెన్స్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఊబకాయంతో బాధపడుతున్నవారు: ఖర్జూరంలో కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఒక సాధారణ సైజు ఖర్జూరంలో సుమారు 20-25 కేలరీలు ఉంటాయి. అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నవారు ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వారి బరువు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా చాలా తక్కువ మొత్తంలో తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ తీసుకోవాలనుకుంటే, వారి రోజువారీ కేలరీల లెక్కల్లో దాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు పెంపు. ఖర్జూరంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులకు ఇది మంచిదే అయినప్పటికీ, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా హైపర్‌కలేమియాతో బాధపడుతున్నవారు ఎక్కువ పొటాషియం తీసుకోవడం ప్రమాదకరం. వారి శరీరంలోని మూత్రపిండాలు అదనపు పొటాషియంను సమర్థవంతంగా తొలగించలేవు. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఇలాంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తినే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.



# సినిమా




## హిట్ 3 లైఫ్ లేకుండా చేయకూడదంటే..?



: డైరెక్టర్ గా ఛాన్స్ వచ్చింది అంటే తమలోని టాలెంట్ ని ప్రూవ్ చేసుకోవాలని ప్రతి ఒక్కరు ట్రై చేస్తారు. రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా క్రైం థ్రిల్లర్ తో తన సత్తా చాటాలని చూస్తున్నాడు డైరెక్టర్ శైలేష్ కొలను. అతను చేసిన హిట్ 1, 2 సినిమాలు సక్సెస్ అయ్యాయి. హిట్ యూనివర్స్ లో హిట్ థర్డ్ కేస్ మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఐతే హిట్ 2 తర్వాత డైరెక్టర్ శైలేష్ విక్టరీ వెంకటేష్ తో సైంధవ్ అనే సినిమా చేశాడు. ఆ సినిమా మీద భారీ అంచనాలు ఉండగా అది కాస్త డిజాస్టర్ అయ్యింది. సంస్కృతం శైలేష్ సైంధవ్ ని ఒక మిషన్ లా కంప్లీట్ చేశాడు. సినిమా టెక్నికల్ గా హై స్టాండర్డ్స్ లో ఉంటుంది. కానీ ఆడియన్స్ కి కావాల్సిన ఎమోషన్ ని పట్టుకోలేకపోయాడు. అందుకే ఆ సినిమా మిస్ ఫైర్ అయ్యింది. ఐతే ఫ్లాప్ పడిన డైరెక్టర్ కి మరో ఛాన్స్ రావడం చాలా కష్టం. కానీ సైంధవ్ ఫ్లాప్ పడ్డా కూడా నాని హిట్ సీక్వెన్స్ కి ఛాన్స్ ఇచ్చాడు. హిట్ 3 సినిమాలో నాని నటించడం కూడా ప్లస్ పాయింటే అని చెప్పొచ్చు. హిట్ 3 సినిమాతో శైలేష్ కచ్చితంగా తన సత్తా చాటాల్సిన అవసరం ఉంది. ఇది అతని కెరీర్ ని డిసైడ్ చేసే సినిమా అని కూడా చెప్పొచ్చు. ఎందుకంటే ఒక డిజాస్టర్ తర్వాత ఎలా లేదన్నా మూడు నాలుగేళ్లు ఖాళీగా ఉండాల్సి వస్తుంది. కానీ శైలేష్ కి సైంధవ్ ఫ్లాప్ పడినా కూడా వెంటనే నాని హిట్ 3 ఛాన్స్ ఇచ్చాడు. ఐతే హిట్ ఫ్రాంచైజీలో భాగంగా వస్తున్న హిట్ 3 మీద అంచనాలైతే భారీగా ఉన్నాయి. ఈ సినిమా విషయంలో మేకర్స్ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. శైలేష్ కూడా హిట్ యూనివర్స్ ని పర్ఫెక్ట్ ప్లానింగ్ తో చేస్తూ వస్తున్నాడు. మరి హిట్ 3 శైలేష్ కి సక్సెస్ అందిస్తుందా. ఆ డైరెక్టర్ మళ్లీ మళ్లీ సినిమాలు తీసేలా పుష్ చేస్తుందా అన్నది చూడాలి. హిట్ 3 కాదు హిట్ ఫ్రాంచైజీలు భారీ ఐడియాలు ఉన్నట్టు తెలుస్తుంది. అంతేకాదు చివరి భాగంలో హిట్ హీరోలంతా కూడా కనిపించేలా శైలేష్ ప్లానింగ్ ఉందని తెలుస్తుంది.


## ఎన్టీఆర్-నీల్ మూవీ మరో క్రేజీ రూమర్‌తో భారీ హైప్



అభిమానులతో పాటు, పాన్ ఇండియా ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రశాంత్ నీల్ మూవీ షూటింగ్ ఇప్పటికే ప్రారంభం అయింది. ఇటీవలే ఎన్టీఆర్ షూటింగ్‌లో జాయిన్ అయిన విషయం తెల్సిందే. కర్ణాటకలో భారీ సెట్ నిర్మించిన ప్రశాంత్ నీల్ మెజార్టీ షూటింగ్ పార్ట్‌ను అక్కడే చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ సినిమాలో ఒక ప్రత్యేక పాట ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఆ పాట కోసం ప్రముఖ హీరోయిన్‌ను ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయని చాలా రోజులుగా సినీ వర్గాల్లో, మీడియా సర్కిల్స్‌లో ప్రచారం జరుగుతోంది. సంస్కృతం నేషనల్ క్రష్ రష్మిక మందన్నను ఎన్టీఆర్-నీల్ మూవీలో భాగం చేసేందుకు గాను ప్రయత్నాలు జరుగుతున్నాయని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. శ్రీవల్లిగా రష్మిక మందనకి వచ్చిన క్రేజ్ ఏంటో అందరికీ తెలిసిందే. అలాంటి హీరోయిన్ ఇప్పుడు ఎన్టీఆర్-నీల్ కాంబో మూవీలో నటించడం ద్వారా కచ్చితంగా సినిమాకు మంచి బజ్ క్రియేట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అది స్పెషల్ సాంగ్ అయినా కచ్చితంగా ఇప్పటికే ఉన్న అంచనాలు పెంచడం ఖాయం. ఈమధ్య కాలంలో స్టార్ హీరోయిన్స్ ఐటెం సాంగ్స్ మంచి ఆధరణ దక్కించుకుంటున్నాయి. అంతే కాకుండా సినిమాకు అదనపు హైప్‌ను తీసుకు వస్తున్నాయి. అందుకే ఈ సినిమాలో రష్మిక మందన్నతో ఐటెం సాంగ్ చేయించాలని మేకర్స్ భావిస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. యానిమల్, పుష్ప 2, ఛావా సినిమాలతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకున్న రష్మిక మందన్న ప్రస్తుతం పలు సినిమాల్లో హీరోయిన్‌గా నటిస్తోంది. అయినా కూడా ప్రశాంత్ నీల్ వంటి స్టార్ దర్శకుడు అడిగితే ఎన్టీఆర్ వంటి సూపర్ స్టార్‌తో కలిసి ఐటెం సాంగ్ చేసేందుకు రష్మిక మందన్న నో చెప్పే అవకాశం లేదని కొందరు అంటున్నారు. ఇప్పటి వరకు ఈ విషయం పుకారుగానే ప్రచారం జరుగుతోంది. మేకర్స్ లో ఆలోచన అనేది లేకుండా ఇలాంటి పుకారు వచ్చే అవకాశం లేదు. కనుక మేకర్స్ ఏదో ఒక సమయంలో ఐటెం సాంగ్‌ను రష్మిక మందన్నతో చేయిస్తే బాగుంటుందని అనుకుని ఉంటారు, మొదలైంది. ఇప్పటి వరకు ఆ విషయమై మేకర్స్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ప్రస్తుతానికి జరుగుతున్న ప్రచారం కారణంగా సినిమాకు మంచి హైప్ క్రియేట్ అవుతుంది. కేజీఎఫ్, సలార్ సినిమాల తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వస్తున్న సినిమా ఇదే కావడంతో అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. పైగా రష్మిక మందన్న వంటి స్టార్ హీరోయిన్ ఐటెం సాంగ్ చేస్తే అది అదనపు హైప్‌ను క్రియేట్ చేస్తుంది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో మూవీలో రష్మిక మందన్న ఐటెం సాంగ్ చేయాలని చాలా మంది సినీ అభిమానులు ముఖ్యంగా ఎన్టీఆర్ అభిమానులు బలంగా కోరుకుంటున్నారు. ఈ విషయమై ఎప్పుడు అధికారిక ప్రకటన వస్తుందో చూడాలి. ఎన్టీఆర్-నీల్ కాంబో మూవీ 2026 సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి

## గీతా ఆర్ట్స్ రేంజ్ పెంచేలా అల్లు అరవింద్ బిగ్ ప్లాన్

తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత ప్రఖ్యాతి గాంచిన నిర్మాణ సంస్థల్లో గీతా ఆర్ట్స్ ఒకటి. ఈ బ్యానర్ ద్వారా ఎన్నో సూపర్ హిట్ సినిమాలు తెలుగు ప్రేక్షకులకు అందాయి. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్‌ను మరో స్థాయికి తీసుకెళ్లే దిశగా ముందడుగులు వేస్తున్నారు. గత కొన్నేళ్లుగా కేవలం స్టార్ హీరోలతో మాత్రమే కాదు, యువతర నటులతో కూడిన కొత్త తరహా చిత్రాలపై కూడా దృష్టి పెడుతున్నారు. ఉం2 పిక్చర్స్ పేరుతో మరో విభాగాన్ని ప్రారంభించి, అక్కడ యువ నటులతో వరుసగా సినిమాలు నిర్మిస్తున్నారు. రీసెంట్ గా 'సింగిల్' అనే మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ సందర్భంగా అల్లు అరవింద్ పలు ఆసక్తికర కామెంట్స్ చేశారు. శ్రీ విష్ణు హీరోగా నటిస్తున్న ఈ సినిమా మే 9న విడుదలకు సిద్ధమవుతుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన అల్లు అరవింద్, గీతా ఆర్ట్స్‌కు సంబంధించి వచ్చే ఐదు సంవత్సరాల ప్రణాళిక ఇప్పటికే సిద్ధమైందని స్పష్టం చేశారు. సంస్కృతం ఎలాంటి గందరగోళం లేకుండా, క్లియర్ గైడ్‌లైన్‌తో సంస్థ ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ ఈవెంట్ సందర్భంగా ఇటీవల వినిపించిన ఓ పుకారుకు




ముగింపు పలికారు. బన్నీ వాసు గీతా కంపౌండ్ నుంచి బయటకు వెళ్లిపోతున్నారని వచ్చిన వార్తలపై స్పందిస్తూ, అల్లు అరవింద్ స్పష్టం చేశారు. "బన్నీ వాసు, నా కోడలు విద్యా కొప్పినీడి ఇద్దరూ గీతా ఆర్ట్స్‌కు రెండు కళ్ళు లాంటి వారు. వాళ్లిద్దరిని విడిగా ఊహించలేం," అంటూ ఫేక్ రూమర్స్ చెక్ పెట్టారు. ఇందులో ఆయన గీతా టీమ్‌పై ఉన్న నమ్మకాన్ని చూపించారు. వద్ద బోయపాటి శ్రీను లాంటి దర్శకులకు అడ్వాన్స్‌లు ఇచ్చారని, రానున్న రోజుల్లో పెద్ద బడ్జెట్ ప్రాజెక్టులతో పాటు మీడియం రేంజ్ సినిమాలూ లైన్‌లో ఉన్నాయని తెలిపారు. అనుభవజ్ఞులైన దర్శకులతో పాటు, కొత్త దర్శకులను అవకాశాలు ఇవ్వాలని అల్లు అరవింద్ నిర్ణయించారు.



## సతీ సమేతంగా సూపర్ స్టార్

తమిళ్ సూపర్ స్టార్ అజిత్ కుమార్ తాజాగా ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మభూషణ్ అవార్డును అందుకున్నారు. ప్రతిష్టాత్మక అవార్డును అందుకునేందుకు గాను అజిత్ కుటుంబంతో కలిసి ఢిల్లీ వెళ్లారు. భార్య షాలినితో పాటు ఇద్దరు పిల్లలతో అజిత్ చెన్నై ఎయిర్ పోర్ట్‌లో కనిపించాడు. ఆ సమయంలో తీసిన ఫోటోలు వైరల్ అయ్యాయి. అజిత్ స్టైలిష్ లుక్‌కి అంతా ఫిదా అయ్యారు. సాధారణంగా మాసిన గడ్డం, తెల్ల జుట్టు ఉండే అజిత్ ఈసారి చాలా స్పెషల్ గా ఇరవై ఏళ్లు తగ్గి మరీ కనిపించాడు అంటూ అభిమానులు ఆ ఫోటోలను తెగ షేర్ చేశారు. అభిమానులతో పాటు నెటిజన్స్ నుంచి ఆ ఫోటోలకు మంచి స్పందన వచ్చిన విషయం తెల్సిందే. సినిమా షూటింగ్ సమయంలో లేదా ఏదైనా ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్న సమయంలో అజిత్ చాలా సింపుల్‌గా, ఓల్డ్ లుక్‌లో కనిపిస్తూ ఉంటాడు. కానీ ఈసారి మాత్రం ఆయన స్టైలిష్ లుక్‌లో కనిపించడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డ్ అందుకునేందుకు గాను గతంలో ఎప్పుడూ లేని విధంగా స్టైలిష్ లుక్‌తో బయట అజిత్ కుమార్ కనిపించారు. అవార్డు వేడుక తర్వాత అజిత్ భార్య షాలినితో తీసుకున్న ఫోటోలను సోషల్ మీడియాతో షేర్ చేశారు. షాలిని ఈ ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేశారు. ఆకట్టుకునే విధంగా ఉన్న ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. సాదారణంగానే అజిత్ ఏదైనా ఫోటో సోషల్ మీడియాలో షేర్ అయితే తెగ ట్రెండ్ కావడం మనం చూస్తూ ఉంటాం. అలాంటి ఇలా స్టైలిష్ లుక్‌లో కనిపించడంతో పాటు, అంతకు మించి అన్నట్లుగా షాలిని మేడంతో ఉండటంతో అభిమానులు ఫోటోలను నిమిషాల వ్యవదిలోనే వైరల్ చేశారు. అజిత్, షాలిని ఫోటోలు ఎప్పుడు వచ్చినా వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా మరోసారి ఈ ఫోటోలతో ఈ స్టార్ కపుల్ సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు. సినిమాలతో ఎప్పుడూ బిజీగా ఉండే అజిత్ కుమార్ చాలా అరుదుగా మాత్రమే ఇలా షాలినితో కలిసి సమయం గడుపుతూ ఉంటారు. తాజాగా ఢిల్లీకి ఫ్యామిలీతో వెళ్లడంతో ఇలా ఫోటోలకు ఫోజ్ ఇచ్చి సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. బ్లాక్ అండ్ బ్లాక్ సూట్‌లో అజిత్ లుక్ అదిరి పోయింది, ఆయనకు ఏమాత్రం తగ్గకుండా షాలిని చీర కట్టు సైతం చూపు తిప్పుకోనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇద్దరిదీ అద్భుతమైన జోడీ అంటూ చాలా మంది అంటూ ఉంటారు. మరోసారి ఇది నిరూపితం అయ్యింది. ఈ ఏడాది ఇప్పటికే రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అజిత్ తాజాగా గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ వారు అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో నిర్మించారు. బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.200 కోట్ల వసూళ్లు నమోదు చేసింది. అజిత్ కొత్త సినిమాను సైతం అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలోనే చేసే విధంగా ప్లాన్ చేస్తున్నాడట. ఆ విషయమై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**